



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






4

## అక్షర యోధుడు రామోజీ

మంత్రి నారా లోకేష్ నివాళి

# అజాతశత్రువు దత్తన్న



- ఆయనది ఆదర్శ రాజకీయ జీవితం
- అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు
- స్వయం సేవక్ నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారు
- భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆటోబయోగ్రఫీ
- ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉంది
- 40 ఏళ్ల నాటి పాతరోజులు గుర్తొచ్చాయి
- ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే...
- తెలుగుజాతిని నెంబర్‌వన్ చేయడమే ధ్యేయం
- 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణలో సీఎం చంద్రబాబు

2

## మహిళల వ్యక్తిత్వంపై దాడిని
# ఉపేక్షించేది లేదు



- ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది
- తల్లులు, చెల్లెళ్లపై వ్యాఖ్యలు క్షమించరాని నేరం
- అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- స్త్రీ జాతికి క్షమాపణలు చెప్పకపోవడం విచారకరం
- వారి ఆత్మగౌరవానికి అండగా కూటమి ప్రభుత్వం
- నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటాం
- వికృత వ్యాఖలను ఖండించిన సీఎం చంద్రబాబు

3

## ఇంటర్ విద్యార్థిని హత్యకేసులో
# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

**ఉన్మాదులు, సైకోలకు రాష్ట్రంలో చోటులేదు**

**ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్**

అనంతపురం రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుండగులు రాక్షస ప్రవృత్తితో మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టడం షాక్‌కు గురిచేసింది. కూటమి ప్రభుత్వంలో ఉన్మాదులు, సైకోలకు చోటులేదన్నారు. తన్మయి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తాం. హత్యకు గురైన సోదరి కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

**స్పందించిన హెూంమంత్రి అనిత**

తన్మయి హత్యపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గోపీనాథ్ అకాల మరణం బాధాకరం

**భౌతికకాయానికి లోకేష్ దంపతుల నివాళి - కుటుంబసభ్యులకు నివాసంలో పరామర్శ**





4

## ప్రతిభకు ప్రోత్సాహం

- నేడు రాష్ట్రవ్యాప్తంగా షైనింగ్ స్టార్స్ అవార్డులు
- పార్వతీపురంలో పాల్గొననున్న మంత్రి లోకేష్
- టెన్త్, ఇంటర్‌లో పదేళ్ల తర్వాత కీలక సంస్కరణలు

## ఏపీఈఏపీ సెట్ ఫలితాల విడుదల

ర్యాంకర్లకు మంత్రి నారా లోకేష్ అభినందన

## నా చివరి రక్తపు బొట్టు వరకు
# బందరు కోసం శ్రమిస్తా



- బీచ్ ఫెస్టివల్ విజయం సంతోషంగా ఉంది
- బందరు పర్యాటకం చాటి చెప్పడమే లక్ష్యం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

5

## మంగినపూడి బీచ్ జనసంద్రం

- చివరిరోజు పోటెత్తిన పర్యాటకులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- నాలుగురోజుల్లో 15 లక్షల మందిపైనే రాక

6





# అజాతశత్రువు దత్తన్న

- ఆయనది ఆదర్శ రాజకీయ జీవితం
- అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు
- స్వయం సేవక్ నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారు
- భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆటోబయోగ్రఫీ
- ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉంది
- 40 ఏళ్ల నాటి పాతరోజులు గుర్తొచ్చాయి
- ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే...
- తెలుగుజాతిని నెంబర్‌వన్ చేయడమే ధ్యేయం
- 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణలో
- సీఎం చంద్రబాబు





హైదరాబాద్ (చైతన్యరథం): అజాత శత్రువు దత్తన్న.. జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం.. ఆయ నకు విరోధులు అంటూ ఉండరు..తెలుగు రాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా దత్తాత్రేయ ఎదిగిన తీరు ఆదర్శనీయమని ప్రశంసించారు. హైదరాబాద్ శిల్పకళా వేదిక లో ఆదివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉందని కొనియాడారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావడం నాకు సంతోషంగా ఉంది. అందరు నేతలను ఒక్కసారి చూడగానే నాకు ఎక్కడ లేని సంతోషం వచ్చింది. 40 ఏళ్ల నాటి పాతరోజులు నాకు గుర్తొచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ రోజుల నుంచి దివిసీమ ఉప్పెన వరకూ దత్తాత్రేయ సేవలు అందించారు..సాధారణ స్వయం సేవక్ నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారు. ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలు ఉన్నాయన్నారు. దత్తాత్రేయ పేరుకే హిందుత్వం.. ఆయన మతం భారతీయం.. కోరుకున్నది జనహితం.. అనుసరిం చేది లౌకిక వాదం..పాటించేది మత సామరస్యం అని అన్నారు.

## అలయ్ బలయ్‌తో ఐకమత్యం

దత్తాత్రేయ ప్రతి ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమంతో అన్ని రాజకీయ పార్టీల నేతల ను ఒక్క తాటిపైకి తీసుకొస్తున్నారు. ఆ కార్యక్రమాన్ని ఐక్యమత్యానికి వేదికగా చేశారు. దత్తాత్రేయకు విరోధులు ఉండరు. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు, ఆదర్శ రాజకీయ జీవితం అంటే బండారు దత్తాత్రేయ గుర్తొస్తారు. "ఒక్క రాత్రిలో ప్రకృతి విలయ తాండవం చేసి లక్షలాదిమందిని తుడిచిపెట్టేసిన దృశ్యాలు చూస్తానని కానీ, అక్కడ శవాలను ఏరుతూ, బతికున్న వారి దాహార్తి తీరుస్తూ కొన్ని వారాలపాటు సేవ చేయాల్సి వస్తుందని అంతకుముందెప్పుడూ ఊహించలేదు" అని ఆయన ఆత్మకథలో రాశారు. ఆ మాటలు ఆయన జీవితంలో చేసిన సేవలను తెలియజేస్తాయని పేర్కొన్నారు.

## లేఖలు రాయడంలో బ్రాండ్ అంబాసిడర్

దత్తాత్రేయ బీజేపీ కార్యకర్తగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా, హిమాచల్ ప్రదేశ్, హర్యానా గవర్నర్‌గా సేవలందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నిబద్ధత ఆయన సొంతం. అన్ని పార్టీల నేతలను కలుపుకునే హుందాతనం ఆయనది. అందుకే ఉన్నతస్థానంలో ఉన్నా ఎప్పుడూ సాధారణ కార్యకర్తగానే పనిచేస్తా రు. ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జైలు జీవితం కూడా అనుభవించారు. ప్రధాని మోదీ పుస్తక సందేశంలో.. ఎమర్జెన్సీ రోజుల్లో దత్తాత్రేయ పోరాటాన్ని ప్రశంసిం చారు. బండారు జీవితంలో 65 ఏళ్లు ప్రజాసేవలోనే ఉన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు, ముఖ్యమంత్రులకు లేఖలు రాసేవారు. లేఖలు రాయడంలో ఆయన బ్రాం డ్ అంబాసిడర్. నేను సీఎంగా ఉన్నప్పుడు దత్తాత్రేయ ఎన్ని లేఖలు రాశారో నాకే గుర్తు లేదు అని వ్యాఖ్యానించారు.

## పదవులకే వన్నె తెచ్చిన నేత

1991లో దత్తాత్రేయ మొదటిసారి ఎంపీ అయ్యారు. 1996లో ఏపీ బీజేపీ అధ్యక్షుడ య్యారు. 1999, 2002, 2003, 2014లో అధ్యక్షుడిగా సేవలు అందించారు. 2004 లో బీజేపీ జాతీయ కార్యదర్శిగా, 2013లో జాతీయ ఉపాధ్యక్షుడిగా, రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా, ఓబీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు. 2021 నుంచి హర్యానా గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన జీవితం, దృక్పథం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉంది. ఏదైనా మాట్లాడా లంటే వ్యక్తిత్వం ఉండాలి. ధైర్యంగా సందేశం ఇవ్వాలంటే ఒక చరిత్ర ఉండాలి. ఈ రెండూ దత్తాత్రేయకు ఉన్నాయి. ఉత్తర, దక్షిణ భారతదేశంలో పనిచేసి ప్రజలతో మమే కం అయ్యారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి వేరైనా ప్రాంతాలు ఒక్కటే



*ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే..తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్‌వన్‌గా నిలపడమే ధ్యేయం. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడైన పీవీ నరసింహారావు ఈ గడ్డపై పుట్టిన బిడ్డే. ఈ శిల్పకళా వేదిక పేరు వినగానే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. తెలుగుజాతిని ఏ విధంగా అగ్రస్థానంలో పెట్టాలని ఆలోచన చేసినప్పుడు హైటెక్ సిటీతో హైదరాబాద్ అభివృద్ధికి నాంది పలికాం. అప్పటి ప్రధాని వాజ్‌పేయితో హైటెక్ సిటీని ప్రారంభించి ఐటీ, టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఆ సమయంలో మన వారసత్వాన్ని మరిచి పోకూడదని చెన్నారెడ్డిని కలిసి ఈ స్థలం ఇవ్వాలని కోరగా వెంటనే ఇచ్చారు. దీంతో వెంటనే శిల్పకళా వేదిక, శిల్పారామం రెండూ అభివృద్ధి చేశాం. ఓ వైపు హైటెక్ సిటీ మరోవైపు ఐటీ కంపెనీలు... మధ్యలో శిల్పకళా వేదిక, శిల్పారామం ఏర్పాటు చేశాం. బిల్ క్లింటన్ వచ్చిన సమయంలో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు కొత్తగా సైబరాబాద్ నిర్మాణానికి రూపకల్పన చేశాం. రాజకీయాల్లో మనం చేసిన మంచి పనుల తో ప్రజలకు ఫలితాలు వచ్చినప్పుడు దానికి మించిన ఆనందం ఉండదు. భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రధాని మోదీ తీసుకున్నారు. తెలుగుజాతిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనం తీసుకోవాలని కోరారు.*

చైతన్యరథం

## టీడీపీతోనే గోపీనాథ్ రాజకీయాల్లోకి వచ్చారు

**ఆయన ఆకస్మికంగా మృతి బాధాకరం**

**- సీఎం చంద్రబాబు సంతాపం**




అమరావతి (చైతన్యరథం): బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. తీవ్ర అస్వస్థతతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన గోపీనాథ్ చికిత్స పొందుతూ మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్థించారు. గోపీనాథ్ రాజకీయ ప్రయాణం తెలుగుదేశం పార్టీతో ప్రారంభమైందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుయువత ప్రధాన కార్యద ర్శిగా, హైదరాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేసుకున్నారు. 2014లో టీడీపీ తరపున జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచిన గోపీనాథ్.. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు. గోపీనాథ్ మృతికి నివాళులర్పిస్తూ ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహిళల వ్యక్తిత్వంపై దాడిని

# ఉపేక్షించేది లేదు

- ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది
- తల్లులు, చెల్లెళ్లపై వ్యాఖ్యలు క్షమించరాని నేరం
- అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- స్త్రీ జాతికి క్షమాపణలు చెప్పకపోవడం విచారకరం
- వారి ఆత్మగౌరవానికి అండగా కూటమి ప్రభుత్వం
- నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటాం
- వికృత వ్యాఖలను ఖండించిన సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్యరథం): మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాటు హెచ్చరించారు. రాజధాని ప్రాంత మహిళలపై వికృత వ్యాఖ్యలను ఒక ప్రకటనలో ఖండించారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీ మూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదర ణతో చూస్తాం. అలాంటి రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సి గ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం. రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వ హననం చేసేలా.. అవమానించేలా చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించక పోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశపూర్వకంగా, నీచాతి నీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించేలా ఉన్నాయి. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు.



### పాత జ్ఞాపకాలు గుర్తొచ్చాయ్...

హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆదివారం అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ జరిగింది. ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చాలారోజుల తర్వాత అందరు నేతలను ఒక్కసారి చూడగానే సంతోషం వచ్చింది. 40 ఏళ్ల నాటి పాతరోజులు నాకు గుర్తొచ్చాయని తెలిపారు.













## అక్షర యోధుడు రామోజీ
## మంత్రి నారా లోకేష్ నివాళి

హైదరాబాద్ (చైతన్యరథం): పద్మవిభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘన నివాళులర్పిస్తూ ప్రకటన విడుదల చేశారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అడుగుపెట్టిన ప్రతిరంగం లోనూ ఆయన చెరగని ముద్రవేశారు. 'ఈనాడు' ద్వారా పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టించారు. అవినీతిపై అక్షర యుద్ధం సాగించారు. నియంతృత్వ పోకడలపై అలు పెరుగని పోరాటం చేశారు. తన చివరి శ్వాస వరకు ప్రజాశ్రేయస్సు కోసం పరి తపించిన వ్యక్తి రామోజీరావు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. తెలుగుజాతి కీర్తిశిఖరం రామోజీరావు సేవలు చిరస్మరణీయం.. ఆయన జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

## నేటి నుంచి రెండురోజులు
## మన్యం, విశాఖలో లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ సోమ, మంగళవారాల్లో రెండురోజుల పాటు పార్వతీపురం మన్యం, విశాఖపట్నం జిల్లాల్లో పర్యటించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం 11 గంటలకు పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్‌కు చేరుకుని 'షైనింగ్ స్టార్స్ అవార్డ్స్' కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు పార్వతీపురం మండలం చిన్న బొండపల్లిలో ఉత్తమ కార్యకర్తలు, నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. 10వ తేదీన మంగళవారం ఉదయం విశాఖ 10 గంటలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇంటిని సందర్శించనున్నారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విశాఖ కలెక్టరేట్‌లో యోగాంధ్ర కార్యక్రమంపై నిర్వహించే సమీక్షలో పాల్గొంటారు.

# గోపీనాథ్ భౌతికకాయానికి
# మంత్రి లోకేష్ దంపతుల నివాళి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భౌతికకాయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు ఆదివారం సందర్శించి నివాళు లలర్పించారు. మాదాపూర్‌లోని ఆయన నివాసానికి చేరుకుని అంజలి ఘటించారు. అనంతరం గోపీనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గోపీనాథ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది.. గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం పొందడం బాధాకరం. తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1982లో పార్టీలో చేరిన ఆయన 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా వరుసగా మూడుసార్లు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.





# ఏపీఈఏపీ సెట్ ఫలితాల విడుదల

- ఇంజనీరింగ్ విభాగంలో 71.65 శాతం
- అగ్రి, ఫార్మా విభాగాల్లో 89.80 శాతం ఉత్తీర్ణత
- ర్యాంకర్లకు మంత్రి నారా లోకేష్ అభినందన



కాకినాడ (చైతన్యరథం): ఏపీలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్-2025 ఫలితాలను జేఎన్టీయూ-కాకినాడ వీసీ ఆచార్య సీఎస్ఆర్‌కే ప్రసాద్ ఆదివారం సాయంత్రం విడుదల చేశారు. ఈ పరీక్షల్లో 75.67 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈఏపీ సెట్ నిర్వహించిన కేవలం 12 రోజు ల్లోనే ప్రభుత్వం ఈ ఫలితాలను విడుదల చేయడం విశేషం. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా, హైద రాబాద్‌లో మొత్తంగా 145 కేంద్రాలలో నిర్వహించిన ఈ పరీక్షకు 3,62,448 మంది దరఖాస్తు చేసుకోగా 3,40,300 మంది హాజరైనట్లు వెల్లడించారు. వీరిలో 2,57,509 మంది (75.67% ఉత్తీర్ణత) అర్హత సాధించారని వెల్లడించారు. పరీక్షలు నిర్వహించిన స్వల్ప వ్యవధిలోనే ఫలితాలు విడుదల చేయడంపై వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మే 19 నుంచి 20 వరకు అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి నాలుగు సెషన్లలో పరీక్ష నిర్వహించగా.. 75,460 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 67,761 మంది (89.80 శాతం) అర్హత సాధించారు. మే 21 నుంచి 27 వరకు ఇంజినీరింగ్ విభాగానికి 10 సెషన్లలో జరిగిన పరీక్షకు 2,64,840 మంది విద్యార్థులు హాజరు కాగా.. వీరిలో 1,89,748 మంది (71.65 శాతం) అర్హత సాధించారు.

**టాప్ ర్యాంకర్లు వీరే..**

ఇంజినీరింగ్ విభాగంలో మొదటి ర్యాంక్ 96.39 స్కోరుతో హైదరాబాద్‌కు చెందిన అనిరుధ్‌రెడ్డి, రెండో ర్యాంక్‌ను 95.57 స్కోరుతో శ్రీకాళహస్తికి చెందిన భానుచరణ్‌రెడ్డి, మూడో ర్యాంక్‌ను 94.75 స్కోరుతో పాలకొల్లుకు చెందిన యశ్వంత్ సాత్విక్ దక్కించు కున్నారు. అగ్రి, ఫార్మా విభాగంలో మొదటి ర్యాంక్ వెంకట నాగసాయి(పెనమలూరు),రెండో ర్యాంక్-షణ్ముఖ నిశాంత్(చందానగర్, రంగారెడ్డి),మూడో ర్యాంక్-వినయ్ మల్లేష్ (ఆలమూరు,కోనసీమ) సాధించారు.

**ర్యాంకర్లకు లోకేష్ అభినందన**

ఏపీఈఏపీ సెట్‌లో ఉత్తీర్ణులైన వారికి, ర్యాంకర్లకు మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

# ప్రతిభకు ప్రోత్సాహం

- నేడు రాష్ట్రవ్యాప్తంగా షైనింగ్ స్టార్స్ అవార్డులు
- పార్వతీపురంలో పాల్గొననున్న మంత్రి లోకేష్
- టెన్త్, ఇంటర్‌లో పదేళ్ల తర్వాత కీలక సంస్కరణలు

విశాఖపట్నం(చైతన్యరథం): టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడానికి "షైనింగ్ స్టార్స్ అవార్డ్-2025" పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు. పార్వతీపురంలో నిర్వహించే కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. విద్యావ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు ఈ అవార్డులు ఇవ్వడం జరుగుతుంది.

**టెన్త్ టాపర్లు 4,168 మందికి అవార్డులు**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 4,168 మంది విద్యార్థులను షైనింగ్స్ స్టార్స్ అవార్డ్స్ పేరుతో సత్కరించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ప్రత్యేక అవసరాలు గల పిల్ల ల కేటగిరీలో వీరిని ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు ప్రతిఒక్కరికీ రూ.20 వేల నగదు బహుమతి, మెడల్‌తో పాటు ప్రశంసాపత్రంతో సన్మానించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 95 మంది విద్యార్థులు మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకోనున్నారు. వీరి లో 65 మంది బాలికలు, 30 మంది బాలురు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చిన 47 మందికి ఈ ఏడాది మే 20న ఉండవల్లి నివా సంలో లోకేష్ షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం చేశారు.

**ఇంటర్‌లో 920 మందికి అవార్డులు**

ఇంటర్ విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన 920 మందిని షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికచేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ, ఓసీ, పీహెచ్ విభాగాల నుంచి వారిని ఎంపిక చేశారు. ప్రతి అవార్డు గ్రహీతకు పతకం, రూ.20 వేల నగదు బహు మతి, సర్టిఫికెట్‌తో సత్కరించనున్నారు. గత ఏప్రిల్ 15న రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరి చిన 52 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులను లోకేష్ ఉండవల్లి నివా సంలో సత్కరించారు.

**ఇంటర్ విద్యలో విప్లవాత్మక సంస్కరణలు**

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ దాదాపు దశాబ్దం తర్వాత ఇంటర్మీడియట్ విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారు. ఫలితంగా గత పదేళ్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైం ది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కార్యక్రమం కింద ఇంటర్ విద్యార్థులకు ఉచితం గా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు అందజేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు జనవరి 4వతేదీనుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేశారు. ఐదేళ్ల తర్వాత 217 మందికి అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులు కల్పించారు. గత ఏడాది అక్టోబర్ నుంచి కేంద్రీకృత మూల్యాంకన విధానాన్ని ప్రారంభించారు. ఇంటర్నల్ పరీక్షల ఫలితాలను, అధ్యాపకుల పనితీరును నెలవారీగా సమీక్ష చేస్తూ మెరుగుదలకు సూచనలు ఇస్తున్నారు. జూనియర్ కళాశాలల సమయాలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మార్పుచేశారు.

**వెనుకబడిన విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళిక**

విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించి 100 రోజుల ప్రణాళికను విజయవంతంగా అమలుచేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి అందజేశారు. ఏడాదిలో మూడుసార్లు పేరెంట్-టీచర్స్ సమావేశాలు నిర్వ హించి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యార్థుల పనితీరుపై తల్లిదం డ్రులకు తెలియజేసేందుకు తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటుచేశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం కేర్ టేకర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

దీనిద్వారా ప్రతి జూనియర్ లెక్చరర్ కనీసం 10 మంది విద్యార్థులను దత్తత తీసుకుని ఫలితాలను మెరు గుపర్చే బాధ్యత అప్పగించారు.

2025-26 విద్యాసంవత్సరం నుంచి పోటీ పరీక్షల మెటీ రియల్ పుస్తకాలను ఉచితంగా అందజేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ స్ట్రీమ్ విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు కోచింగ్ కూడా ఏర్పా టు చేయాలని నిర్ణయించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కరిక్యులమ్‌లో మార్పులు తెచ్చారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతికతలకు అనుగుణంగా కొత్త పాఠ్యాంశాలు, పరీక్షా విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటు గా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు దాదాపు దశాబ్దం తర్వాత మంత్రి లోకేష్ చేపడుతున్న సంస్కరణలను సత్ఫలితాలు ఇస్తున్నాయి.

## నా చివరి రక్తపు బొట్టు వరకు

# బందరు కోసం శ్రమిస్తా

**బీచ్ ఫెస్టివల్ విజయం సంతోషంగా ఉంది - బందరు పర్యాటకం చాటి చెప్పడమే లక్ష్యం: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**















మచిలీపట్నం (చైతన్యరథం): నా చివరి రక్తపు బొట్టు వరకు బందరు కోసం శ్రమిస్తానని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో ఇలాంటి జన సునామీ చూస్తుం టే చాలా సంతోషంగా ఉంది.. దేశంలో ఏ బీచ్‌లో కూడా ఇలాంటి ఫెస్ట్ జరగలేదు..ఇలాంటి కార్యక్రమం విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు.. బందరు పర్యాటక అవకాశా లను ప్రపంచానికి చాటి చెప్పడమే నా లక్ష్యమన్నారు. రేపల్లె మచిలీపట్నం రైల్వే మార్గం పూర్తి చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. 2014-19 మధ్య బందరులో ఉన్న పర్యాటక అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అను కు న్నాం.. సింగపూర్, దుబాయ్ లాంటి దేశాలకు పర్యాటకమే ఆధారం..మన రాష్ట్రం లో కూడా అద్భుతమైన అవకాశాలున్నాయి. పోరాటంతో సాధించుకున్న పోర్టును జూన్ 2026 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. పల్లె తుమ్మలపాలెంలో క్రిటికల్ మినరల్ పార్కును ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తద్వారా ఇక్కడి నుంచి వ్యాపార అవకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తప్పుడు కేసుతో తనను 53 రోజులు పాటు రాజమండ్రి జైల్లో పెట్టినపుడు బాధపడ్డా.. నిద్రలేని రాత్రులు గడిపా.. బందరు ప్రజలు ఇచ్చిన పునర్జన్మతో మళ్లీ ఈ రోజు మీ ముందు నిలబడ్డా.. నా చివరి రక్తపు బొట్టు వరకు బందరు అభివృద్ధి కోసం శ్రమి స్తా.. ప్రజల సహకారంతో బందరు అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. బందరు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో ఉపాధికి కేంద్రంగా మారుస్తా. బీచ్ ఫెస్ట్ కోసం నెల రోజుల నుండి శ్రమించిన అధికారులందరికీ ధన్యవాదాలు. అర్ధరాత్రు లు శ్రమించి పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశ్రామిక సిబ్బందికి ధన్య వాదాలు.. పోలీస్, రెవెన్యూ సహా ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు రేయింబవళ్లు శ్రమించిన ప్రతిఒక్కరికీ పాదాభివందనం తెలిపారు.

### గత ప్రభుత్వం పట్టించుకోలేదు: అనగాని

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఎక్కడ ఇలాంటి వేడుక నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం హయాంలో పులికాట్‌లో ఫ్లెమింగో ఫెస్టివల్, మంగినపూడిలో మసులా బీచ్ పం డుగను పట్టించుకోలేదన్నారు. మన ప్రభుత్వం వచ్చాకే ఈ రెండు ఉత్సవాలు ఘనం గా నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో పెట్టుబడిదారులే కాదు.. పక్షులు.. పర్యాటకు లు కూడా పారిపోయాయని విమర్శించారు. మన ప్రాంతంలో టూరి జంను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ కబడ్డీ, వాలీ బాల్‌లు ఈ ప్రాంతంలో జరిపిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మంచి సంకల్పం తో మంత్రి రవీంద్ర చేసిన ప్రయత్నాన్ని మీరంతా గ్రాండ్ సక్సెస్ చేశారన్నారు.. అందుకు అందరికీ ధన్యవాదాలు చెబుతున్నా.. మచిలీపట్నం అభివృద్ధి చేయాలని కొన్నేళు ్లగా రవీంద్ర, మేము పాటు పడుతున్నామని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ బందరు అభివృద్ధికి ఎంతో కాలంగా పనిచేస్తున్నామ న్నారు. బీచ్ కళకళలాడే విధంగా చేయాలన్న కోరిక నెరవేరే వరకు కృషి చేస్తామ న్నారు. మంత్రి కొల్లు రవీంద్ర కృషి, ముఖ్యమంత్రి సహకారంతో కృషితో పోర్టు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్‌లు బండి రామక్రిష్ణ, వీరంకి గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### త్రిముఖ చిత్ర బృందం సందడి

మసులా బీచ్ ఫెస్టివల్‌లో ఆదివారం రాత్రి త్రిముఖ చిత్ర బృందం సభ్యులు సందడి చేశారు. ఈ చిత్రంలో బందరుకు చెందిన యోగేష్ కల్లే హీరోగా నటిస్తుం డగా..హీరోయిన్‌లుగా ఆకృతి అగర్వాల్, సాహితీలు నటిస్తున్నారు. ఈ సినిమాకు రాజేష్ దర్శకుడు. హీరో యోగేష్ మాట్లాడుతూ త్రిముఖ సినిమాను పాన్ ఇం డియా చిత్రంగా నిర్మాణం చేశామన్నారు. ఐదు భాష ల్లో విడుదల చేయాలని చూస్తున్నామన్నారు. మూవీ ప్రమో షన్ ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈనెల అంతా సినిమా ప్రమోషన్ చేస్తామన్నారు. ఈ నెలాఖరులోపు సినిమా విడుదల తేదీని ప్రకటించను న్నట్లు తెలిపారు. సినిమాలో సన్నీలియోన్ ప్రత్యేక పాత్ర చేశారు..నేను పుట్టి పెరిగింది మచిలీపట్నం.. ఇక్కడే చదువుకున్నాను.. పుట్టిన ఊరి నుంచి నా సిని మా ప్రమోషన్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

### బీచ్ కబడ్డీ విజేతలు ఆంధ్రప్రదేశ్, హర్యానా

మసూలా ఫెస్ట్‌ను పురస్కరించుకుని మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో నిర్వహిస్తున్న 13వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఏపీ విజేతగా నిలిచింది. ద్వితీయస్థానంలో రాజస్థాన్, తృతీయస్థానంలో ఉత్తరాఖండ్, హర్యానాలు నిలిచాయి. మహిళల విభాగంలో హర్యానా జట్టు విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో హిమాచల్‌ప్రదేశ్, తృతీయ స్థానంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లు నిలిచాయి.

### బీచ్ వాలీబాల్ విజేతలు విజయనగరం, గుంటూరు

ఆహ్వాన బీచ్ వాలీబాల్ పోటీల్లో పురుషుల విభాగంలో మొదటిస్థానంలో విజయనగ రం, ద్వితీయ స్థానంలో కృష్ణా జిల్లా జట్టు, తృతీయస్థానంలో వైజాగ్ నిలిచాయి. నాల్గో స్థానాన్ని శ్రీకాకుళం కైవసం చేసు కుంది. అలాగే మహిళల విభాగంలో మొదటి స్థానం గుంటూ రు జట్టు కైవసం చేసుకోగా, విశాఖపట్నం ద్వితీయస్థానం, కృష్ణా జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి.



# మంగినపూడి బీచ్ జనసంద్రం

- చివరిరోజు పోటెత్తిన పర్యాటకులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అలరించిన సాహస క్రీడలు
- నాలుగురోజుల్లో 15 లక్షల మందిపైనే రాక





మచిలీపట్నం(చైతన్యరథం): మసులా బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా చివరిరోజు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. మంగినపూడి బీచ్‌లో ఎటుచూసినా జనంతో కిక్కిరిసిపోయింది. ఎండను సైతం లెక్కచేయకుండా వాహనాల్లో తరలివచ్చారు. ఒక పక్క వాలీబాల్, కబడ్డీ పోటీలు, మరోపక్క సీ కియాకింగ్ పోటీలు, హెలికాప్టర్ రైడ్, పారా గ్లైడింగ్ తో కోస్తా తీరం అందాలు వీక్షిస్తూ పర్యాటకులు సేద దీరారు. చివరి రోజు ఆదివారం కావడంతో బీచ్‌లో సముద్ర స్నానాలు చేస్తూ సంతోషంగా గడిపారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ పంపిణీ నిర్వహించారు.

**హుషారెత్తించిన ప్రదర్శనలు**

ఆదివారం సాయంత్రం ప్రజల హర్ష




ధ్వానాల మధ్య మంగినపూడి బీచ్ ఒడ్డున మసులా బీచ్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గాయనీ గాయకుల పాటలు అలరించాయి. బందరుకు చెందిన హీరో యోగేష్ (బందరు బాయ్), హీరోయిన్ ఆకృతి అగర్వాల్, సాహితి (పొలిమెర హీరోయిన్), డైరెక్టర్ రాజేష్, చిత్రం శ్రీను, జూనియర్ రాజశేఖర్ (గబ్బర్‌సింగ్ ఫేమ్)లు ఆకట్టుకున్నారు. నిర్మాతలు రమేష్, శ్రీదేవి మద్దాలి పాల్గొన్నారు. క్లాసికల్ డ్యాన్స్ అరుణోదయ కళా సమితి ప్రదర్శించిన డ్యాన్స్ ఆకట్టుకుంది. ఫోక్ డప్పు డ్యాన్స్ అదిరింది. మచిలీపట్నానికి చెందిన శ్రీచరణ్ టీమ్ పాడిన పాటలు అలరించాయి. మ్యూజికల్ డైరెక్టర్ రామ్ మిరియాల యువతను ఉద్దేశించి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. మాయ.. మాయ.. జిందగీ మొత్తం మాయ అంటూ పాడిన పాట, ఓహో చిట్టి.. నీ నవ్వు అంటే.. లక్ష్మీ పటాసే.., చందమామ వచ్చిందా..రమ్మంటే వచ్చిందా.. రాధికా.. రాధికా పాట, లాలా గూడ, అంబర్‌పేట, డిల్లు అంటూ పాడిన పాటలు హుషారెత్తించాయి. జబర్దస్త్ టీమ్ సునామీ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఎమ్మెల్యే జాబ్ రికమండేషన్ పొలిటికల్ స్కిట్ అద్యంతం ఆకట్టుకుంది. సునామీ సుధాకర్ ఎన్టీఆర్, ఏఎన్నార్ పాటలు పాడుతూ చేసిన గాలి పటాల డాన్స్ ఆకట్టుకుంది. తొలుత చిన్నారుల బృందం ప్రదర్శించిన కూచిపూడి నాట్యం కళాకారులను కట్టిపడేసింది. నాంచారయ్య బృంద సభ్యుల డప్పు కళాకారుల నృత్య ప్రదర్శన కూడా ఆకట్టుకుంది. ప్రేక్షకులకు మృదుల, చంద్రిక యాంకరింగ్ ఆద్యంతం వినో దాన్ని పంచింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, జిల్లా అధి కారులు పాల్గొన్నారు.

**విజయవంతంలో మంత్రి కొల్లు పాత్ర**

మంగినపూడి బీచ్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నాలుగురోజుల పాటు నిరాటంకంగా నిర్వహించిన మసులా బీచ్ ఫెస్టివల్ అద్భుతం అనేలా నిర్వహించారు. ఎండా లేదు.. వానా లేదు.. ట్రాఫిక్ లేదు.. మరొకటి లేదు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లక్షలాది పర్యాటకుల ఆనందానికి ఏదీ అడ్డు లేదు. జూన్ 5వ తేదీ తొలిరోజు సాయంత్రం గేట్ ఆఫ్ అ మరావతి ఐకానిక్ టవర్, వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో గనులు భూగర్భవనరులు ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ ఇతర ఉన్నతాధికారులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండవ రోజు నుంచి కబడ్డీ, వాలీబాల్, సీ కయాకింగ్ ఆటల పోటీలు.. బుల్లి, వెండితెర నుంచి సినీతారల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టుల్లో వివిధ రకాల వంటకాల రుచులు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, సముద్రంలో బోట్ రైడింగ్ వంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటితో పాటుగా చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, అడ్వెంచర్ స్పోర్ట్స్, రోల్డ్ గోల్డ్ నగలు కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు తదితర స్టాల్లు పర్యాటకులను ఆకర్షించాయి. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధిక మొత్తంలో తాగునీరు, మరుగు దొడ్లు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా ముందు జాగ్రత్తగా 5 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక గుర్తింపు టోకెన్లు అందించారు. జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మంత్రి కొల్లు రవీంద్ర మంగినపూడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో మసులా బీచ్ ఫెస్టివల్ 2025 పేరుతో జిల్లా యంత్రాంగం సహకారంతో బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు సహకారంతో వచ్చిన పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించి మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించడంతో విజయవంతం అయ్యారనే చెప్పవచ్చు. బీచ్ ఉత్సవాలకు హాజరైన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ, పురపాలక పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖల మంత్రు లు కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, శాప్ చైర్మన్ రవినాయుడు, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ మంత్రముగ్ధులై మంత్రి కొల్లుకు కితాబిచ్చారు. మంగినపూడి బీచ్ భవిష్యత్తులో తప్పకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రజలందరి దృష్టిని మచిలీపట్నం వైపు మరల్చేలా విజయవంతంగా నిర్వహించిన ఈ మసులా ఫెస్టివల్ 2025 మంగినపూడి బీచ్ అభివృద్ధికి మార్గం ఏర్పడిందని, బీచ్ అభివృద్ధి చెందడానికి ఎంతో సమయం పట్టదు అనడంలో ఎలాంటి సందేహం లేదు.









### అమరావతి మహిళలపై వ్యాఖ్యల వెనుక కుట్ర

# రాజధానిపై విషం చిమ్మితే కఠిన చర్యలు

### - డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి మహిళలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఒక ప్రకటనలో ఖండించారు. "అమరా వతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు. అమరావతిలో విలసిల్లిన బౌద్ధాన్ని అవహేళన చేశారు. ఆ ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను విస్మరించవద్దు. రాజధా ని అమరావతి కోసం భూములు ఇచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీలు, 14 శాతం బీసీలు ఉన్నారు. రాజధానిపై కుట్రలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు. విశ్లేషకుడి ముసుగులో చేసిన వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర ఉంది. ఇలాంటి కుట్రలను ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలి. రాజధానిని, అక్కడి మహిళలను అవమానించేందుకు కుటిల యత్నం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమరావతి అంటేనే రైతుల త్యాగం

### ఆ ప్రాంత మహిళలపై వ్యాఖ్యలు నీచం - రాజధాని అంటేనే జగన్‌కు అక్కసు: హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి అంటే వేల మంది రైతుల త్యాగమని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అక్కడి రైతులు 1630 రోజులు ఆందోళనలు చేశా రని గుర్తుచేశారు. ఇందులో 270 మంది చనిపోయారన్నారు. 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' పేరుతో తిరుపతికి పాద యాత్ర చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుల పాద యాత్ర సమయంలో అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. అమరావతి మహిళలపై హీనంగా మాట్లాడుతున్నారని మం డిపడ్డారు. "అమరావతిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని పునర్నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.77,200 కోట్లతో పనులు జరుగుతు న్నాయి. ఇప్పటికే రూ.49 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచా రు. భారతీరెడ్డి గురించి తప్పుగా మాట్లాడారని మా పార్టీ సాను భూతిపరుడైనా కిరణ్‌ను అరెస్టు చేసి మహిళల పట్ల గౌరవాన్ని చాటుకున్నాం. రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్లడం చూసి వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. రాష్ట్ర గౌరవానికి భంగం వాటిల్లేలా సాక్షి ఛానల్లో మాట్లాడారు. అమరావతిపై వ్యాఖ్యలను వైసీపీ నేతలూ హర్షించకూడదు. అమరావతి అంటే జగన్‌కు మొదటి నుంచీ అక్కసు ఉంది" అని మండిపడ్డారు.

# విదేశాల్లో భారత్‌కు మద్దతు

- ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతించారు
- రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

రాజమండ్రి (చైతన్యరథం): విదేశాల్లో పాక్‌పై భారత్ తీసుకున్న చర్యలకు మద్దతు లభించిందని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఆల్-పార్టీ పార్లమెంటరీ డెలిగేషన్ (ఆపరేషన్ సింధూర్ అంటూ) ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ, బ్రస్సెల్స్ వంటి ఆరు యూరప్ కేంద్ర ప్రాంతాల్లో పాక్-ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ తీసుకున్న ఆపరేషన్ సింధూర్ యుద్ధ చర్యను వివరించి విదేశా ల్లో భారత్‌కు మద్దతు సాధించడం కోసం వెళ్లడం జరిగిందని చెప్పారు. మన అభిప్రా యాల్ని ఆయా దేశాలు స్వాగతించడం జరిగిందని తెలిపారు. విదేశీ పర్యటన అనం తరం పీటీఐకి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడారు. భారత్ ఏం చెబుతుందో సూటిగా చెప్పాం..పాక్ ఐసోలేట్ అవుతుందని, భారత ప్రభుత్వ నిజాయతీని ప్రపం చానికి చాటి చెప్పడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో ఉగ్రవాద శిబిరా లు మాత్రమే లక్ష్యంగా దాడులు చేయడం జరిగిందని తెలిపారు. ప్రపంచానికి



పాక్ ఉగ్రవాదాన్ని తప్పని చెప్పడం, భారత్‌లో అన్ని పార్టీల ఐక్యతను చూపడం, భారత రాజనీతిలో ఒక గొప్ప చిహ్నంగా ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు లభించిందని పేర్కొన్నారు.

### ఆర్ఎఫ్‌సీలో రామోజీ విగ్రహావిష్కరణ



హైదరాబాద్: రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా రామోజీ ఫిల్మ్ సిటీలోని స్మృతివనం వద్ద కుటుంబసభ్యులు ఘనంగా నివాళ లర్పించారు. ఆత్మీయులు, రామోజీ గ్రూపు ఉన్నతాధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించారు. అనంతరం రామోజీ గ్రూపు కార్పొరేట్ కార్యాలయంలో రామో జీరావు విగ్రహాన్ని ఆయన మనవరాళ్లు సహరి, కీర్తి సోహన, బృహతి, దివిజ ఆవిష్కరించారు.

# యోగాంధ్ర ర్యాలీలు నిర్వహించాలి

### ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కృష్ణబాబు

అమరావతి(చైతన్యరథం): యోగాంధ్ర, అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21న జరిగే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సోమవారం రాష్ట్రమంతటా అన్ని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో ర్యాలీలు నిర్వ హించాలని ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కృష్ణబాబు తెలిపారు. అన్ని గ్రామాలు, మండలాలలో ర్యాలీలు విజయవంతంగా నిర్వహించాలని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి, మండలస్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లకు తెలిపారు. గ్రామ వార్డు స్థాయి నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, ప్రజాప్రతి నిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రొఫెసర్ మాధవీలతకు మంత్రి డోలా అభినందనలు

కొండపి (చైతన్యరథం): చినాబ్ నదిపై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సివిల్ ఇంజ నీరింగ్ ప్రొఫెసర్ మాధవీలతకు మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి అభినందనలు తెలిపారు. బెంగుళూరులో సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మాధవీలత స్వగ్రామం ప్రకాశం జిల్లా ఏడుగుండ్లపాడు అన్నారు. మాధవీలత తెలుగు వారందరికీ గర్వకారణం. 17 ఏళ్ల పాటు ఎన్నో సవాళ్లు ఎదు ర్కొని ఈ ప్రాజెక్టుకు కన్సల్టెగా ఉండి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని ప్రశంసించారు. కఠోర శ్రమ, కృషి పట్టుదలతో ఈ ప్రాజెక్టును దిగ్విజయంగా పూర్తి చేసిన ఆమె మహిళా లోకానికి ఆదర్శమన్నారు.

# మెప్మా విశిష్ట సేవలకు స్కోచ్ అవార్డులు

- తొమ్మిది విభాగాల్లో కార్యక్రమాలకు గుర్తింపు
- దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ
- పట్టణ పేదరిక నిర్మూలనలో సరికొత్త అధ్యాయం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ పురపాలకశాఖ విభాగం అయిన మెప్మాకు దేశంలోని ప్రతిష్టాత్మక తొమ్మిది స్కోచ్ ప్లాటినం అవార్డులు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం, పట్టణ పేదరిక నివారణలో చేసిన అసాధారణ కృషి, వినూత్న కార్యక్రమాలకు గుర్తించి మెప్మాను ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ఇవి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచాయి. భారతదేశంలో అత్యంత స్వతంత్ర సత్కార గౌరవంగా పరిగణించబడే స్కోచ్ ప్లాటినం అవార్డు.. పట్టణ సముదాయాల సాధికారత, పేదరిక నిర్మూలన కోసం మెప్మా చేపట్టిన స్థిరమైన, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. మెప్మా సమర్పించిన 14 ప్రాజెక్టుల్లో తొమ్మిది ప్రాజెక్టులు బహుళ దశల గరిష్ట స్క్రూటినీ ప్రక్రియను విజయ వంతంగా దాటి ఈ ప్రతిష్టాత్మక అవార్డును పొందాయి.

**అవార్డుల పొందిన కార్యక్రమాల వివరాలు**

1. నివాసం: వెబ్, ఫోన్ ఆధారిత సేవల ద్వారా పట్టణ నిరాశ్రయులకు సురక్షితమైన నివాస వసతి, మెరుగైన సేవలు
2. లైవ్లీహుడ్ ట్రాకర్: జీవనోపాధుల పర్యవేక్షణ కోసం సాంకేతికత వినియోగం ద్వారా సత్వర ప్రగతి, నిరంతర సమాచారం
3. బ్యాంక్ లింకేజ్ స్కీమ్: స్వయం సహాయ సంఘాలను బ్యాంక్ లింకేజి ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం
4. ఎంపవరింగ్ ఎస్‌హెచ్‌జీ ఉమెన్ త్రో ఈ కామర్స్: మహిళల ఉత్పత్తులకు ఓఎన్‌డీసీ, నాన్ ఓఎన్‌డీసీ ప్లాట్‌ఫారం ద్వారా ఆన్‌లైన్‌లో మార్కెట్ అవకాశాలు కల్పించడం
5. ఎంపవరింగ్ అర్బన్ ఎస్‌హెచ్‌జీ, స్కిల్ అండ్ ఎకానమీ: ఎస్‌హెచ్‌జీలను గిగ్ ఎకానమీతో అనుసంధానించడం ద్వారా నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాలు
6. ఎస్‌హెచ్‌జీ ఎల్ఈడీ ఎంటర్‌ప్రైజెస్, అర్బన్ జాబ్ క్రియేషన్: ఎస్‌హెచ్‌జీలను వ్యవసాయ రంగంలో భాగస్వాములుగా మార్చడం
7. ప్రేరణ సఖీలు: ఆదర్శంగా నిలిచిన ఎస్‌హెచ్‌జీ మహిళా ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడం
8. స్ట్రీట్ వెండర్స్ మేనేజ్‌మెంట్: వెండర్ కనెక్ట్ యాప్ ద్వారా వీధి విక్రేతల జీవనో పాధి, సంక్షేమానికి మద్దతు
9. బలహీన వృత్తుల సంఘటితం: వల్నరబుల్ వృత్తుల్లో ఉన్న కార్మికులను సంఘ టితం చేసి సాధికారత కల్పించడం


**రాష్ట్రానికే గర్వకారణం**

ఈ సందర్భంగా మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ ఈ విజయానికి ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకాలు, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్‌కుమార్, సీఎం సెక్రటరీ ప్రద్యుమ్న సూచనలు స్ఫూర్తి కారణ మన్నారు. మెప్మా సిబ్బంది, పట్టణ స్వయం సహాయక సంఘాలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు పట్టణ పేదరిక నిర్మూలన దిశగా సాగుతున్న సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్‌కు గర్వ కారణంగా నిలిచింది. పట్టణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న మార్గాలను ఇది దేశానికి చాటిచెప్పిందన్నారు. ఈ ప్లాటినం అవార్డు ప్రదానో త్సవం సెప్టెంబర్ 20న న్యూఢిల్లీలో జరిగే స్కోచ్ సమ్మిట్‌లో గ్రాండ్‌గా జరుగుతుందని తెలిపారు.

# మహిళలను కించపరిస్తే మాడి మసైపోవడం ఖాయం




పాలకొండ, (చైతన్యరథం): రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న ప్రజారాజధానిని అమరావతి రాజధాని మహిళలను కించపరచటం, మహిళలు పైన ఉపయోగించిన పదజాలం పట్ల మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పాలకొండ ఏఎంసీ డైరెక్టర్లు కొప్పర సుభాషిణి, యామల రత్నకుమారి తెలిపారు. అమరావతి మహిళల పట్ల నీచంగా సాక్షి టీవీలో మాట్లాడిన కృష్ణంరాజుని, కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి




## ఉత్తరాంధ్రలో ప్రజ్వరిల్లిన ఆగ్రహజ్వాల

టీవీపైన తక్షణమే వీరిపై తగు చర్యలు తీసుకొని, కేసు నమోదు చేయాలని పాలకొండ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కి ఆదివారం ఫిర్యాదు చేశారు. అమరావతిపై సాక్షి టీవీలో ప్రసారమైన, సాక్షి టీవీ జర్నలిస్టుల వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ నేతలు చెప్పినట్లుగా, సాక్షి మీడియా నడుస్తున్నదని మేము భావిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం ఉద్యమం చేసిన మహిళలు ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో సాక్షి చేస్తున్న విష ప్రచారం. వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్టగా ఉందని, మహిళలపై సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, సాక్షి టీవీలో మాట్లాడిన కృష్ణంరాజుని, కొమ్మినేని శ్రీనివాసరావుఈ తప్పుడు వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర మహిళల వ్యక్తిత్వంపై దాడే అని, దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించపరుస్తూ, జుగుప్సాకరంగా మాట్లాడుతున్న వైసీపీ ఉన్మాదులు తక్షణమే బుద్ధి మార్చుకోవాలి. మహిళలకు క్షమాపణలు చెప్పాలి. అమరావతి మహిళా ఉద్యమ నేతలను వేశ్యలు అని అంటున్న సాక్షి జర్నలిస్టులపైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు మాజీ 17 వార్డు కౌన్సిలర్ గుమ్మడి సింహాద్రి, రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షుడు గండి రామినాయుడు అలాగే మహిళా కార్యకర్త పి సూరిడమ్మ, దండాసి జయమ్మ, దార ఆదిలక్ష్మి, గుజ్జల సుశీలమ్మ, ఆర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

### సాలూరులో..

**సాలూరు:** అమరావతి మహిళలపై సాక్షి మీడియా చేసిన అవమానకర వ్యాఖ్యలపై సాలూరు నియోజకవర్గ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళలకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మద్దతు ప్రకటించారు."అమరావతిపై ద్వేషంతో మహిళలను అవమానించడం వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోతారన్నారు.



### కురుపాంలో...

**కురుపాం:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కురుపాం శ్రీమతి. తోయక. జగదీశ్వరి ఆదేశాల మేరకు గుమ్మలక్ష్మీపురం మండల మహిళల ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్లో, గుమ్మలక్ష్మీపురం మండలం, కురుపాం నియోజకవర్గం పరిధిలో అమరావతి రాజధాని మహిళల శీల హననం గురించి సాక్షి మీడియాలో మాట్లాడిన వారిపై, సాక్షి మీడియా పై చర్య తీసుకోవాలంటూ తెలుగు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.



# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

### సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మనుబోలు, చైతన్యరథం): రాష్ట్రంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు మార్గం సుగమం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. "ప్రతి బిడ్డ భవిష్యత్తు ప్రబలంగా ఉండాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చేపడుతున్న చర్యలు రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి," అని సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన మనుబోలులో



జరిగిన లోటస్ వ్యాలీ స్కూలు ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం, మోడల్ స్కూల్ వ్యవస్థను అమలులోకి తేవడం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేస్తున్నామని వివరించారు. "ప్రతి బిడ్డకు మంచి బవిష్యత్తును కల్పించాలన్న లక్ష్యంతో లోకేష్ అన్న అహర్నిశలు శ్రమిస్తున్నారు" అని అన్నారు. మనుబోలు స్కూలు ఆవరణలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గతంలో ఉజ్వలంగా కొనసాగిన యూత్ క్లబ్‌ను వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం చేసి, సిమెంట్ గోదాముగా మార్చారు అని ఆరోపించారు. ఈ క్లబ్‌ను మళ్లీ పునరుద్ధరించి, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడును ఆహ్వానించి ఆధునిక వసతులతో కూడిన స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని విస్మరించి అక్రమార్జనకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని స్పష్టం చేశారు. మనుబోలులో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను సమూలంగా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే, శిథిలావస్థలో ఉన్న వసతి గృహ భవనాన్ని కూల్చి, కొత్త సౌకర్యాలతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.



# నంద్యాలలో నిరసన జ్వాలలు

### సాక్షి రాతలు, విశ్లేషకులకూతలకు నిరసన
### భారీ ప్రదర్శన, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నంద్యాల, (చైతన్యరథం): "ఆంధ్రుల రాజధాని అమరావతిని "వేశ్యల రాజధాని"గా అభివర్ణిస్తూ మహిళలను కించపరిచేలా మాట్లాడిన వైసీపీ నాయకుడు కృష్ణం రాజు, సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని నంద్యాల తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నేతలు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ గౌరీ నాయకత్వంలో అమరావతిపై వైసీపీ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ నిరసన చేపట్టారు. అనంతరం వారు నంద్యాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ రెడ్డిని కలిసి, ఈ విషయమై లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేసి బాధ్యులపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయ్యాలని కోరారు.ఈ సందర్భంగా తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ గౌరీ మాట్లాడుతూ, అమరావతి ఒక పవిత్ర భౌద్ధ క్షేత్రంగా, శాతవాహనుల రాజధానిగా, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతంగా గుర్తింపు పొందిన ఘనత కలిగిన ప్రాంతమని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతాన్ని వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యానించడం కేవలం రాజకీయ దురుద్దేశమే కాకుండా, రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే తీరని నేరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు వ్యక్తిగతంగా మహిళలను కించపరిచేలా మాట్లాడలేదు ఎవరైనా అలాంటి తప్పిదం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అధికారంలో ఉన్నన్నాళ్ళు మహిళాలోకాన్ని తమ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ఇష్టం వచ్చినట్టు కించపరిచేలా మాట్లాడిన గాని చర్యలు తీసుకోలేదని గుర్తు చేస్తూ, నేడు తన అస్థాన సాక్షి టీవీ ఛానెల్‌లో అమరావతి మహిళ లోకాన్ని తీవ్రంగా కించపరుస్తూ డిబేట్లు



పెట్టడాన్ని ఆమె పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబీ మాట్లాడుతూ మహిళల పై ఇటువంటి దుర్మార్గపు వ్యాఖ్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రజాస్వామిక వ్యవస్థలు స్పందించి చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, సమాజం మొత్తం దీనిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసినందుకు రాష్ట్ర ప్రజలు వైసీపీ పార్టీకి 11 సీట్లతో తగిన గుణపాఠం నేర్పించిన బుద్ధిరాని వైసీపీ పార్టీ నేడు తన సాక్షి ఛానల్ ద్వారా యావత్తు మహిళా సమాజాన్ని కించ పరుస్తున్న జగన్ మోహన్ రెడ్డి పార్టీకి ప్రజలు సున్నా సీట్లతో గుణపాఠం తప్పక నేర్పిస్తారని హెచ్చరించారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ అమరావతి మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వెంటనే స్పందించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగు మహిళా విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన పోలీస్ స్టేషన్లు

# సాక్షి మూకలపై ఫిర్యాదుల వెల్లువ



పి గన్నవరం, చైతన్యరథం): సాక్షి చానల్‌పై చర్యలు తీసుకోవాలని పి గన్నవరం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సంసాని లక్ష్మీ గౌరీ అన్నారు. పి గన్నవరం సబ్ ఇన్స్పెక్టర్‌కు తెలుగు మహిళలు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా లక్ష్మీ గౌరీ మాట్లాడుతూ ఇటీవల గత శుక్రవారం సాక్షి టీవీలో కొమ్మినేని శ్రీనివాసరావు లైవ్ షో లో విశ్లేషకుడు కృష్ణంరాజు అమరావతి రాజధానిని వేశ్యల రాజధానిగా మాట్లాడం చాలా అన్యాయమని ఇది కేవలం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో అమరావతి రాజధాని ప్రతిష్ట దిగజార్చే విధంగా వేశ్యల రాజధానిగా అభివర్ణించడం చాలా దురదృష్టకరం అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు పైన సాక్షి ఛానల్‌పైన వెంటనే చర్యలు వైసీపీ ఇంకా తన వైఖరి మార్చుకోకుండా మహిళల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించడం దారుణమన్నారు. మహిళలను అవమానపరచడం జగన్ అండ్ కో బ్యాచ్ కు అలవాటైపోయింది అన్నారు.మహిళల గౌరవ భంగం కలిగితే సొంత పార్టీ వారిని సైతం టీడీపీ అధిష్టానం క్షమించదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి కిరణ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి అతనిపై కేసు పెట్టి అరెస్టు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల చిత్కారానికి గురై ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన జగన్ అక్కసుతో, ద్వేషంతో తన బ్లూ మీడియాతో విషం కక్కించే ప్రయత్నం చేస్తున్నాడని ఇటువంటి చర్యలు కొనసాగిస్తే ప్రజలు రాష్ట్రం నుంచి సాగనంపుతారని అన్నారు. సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజుతో ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత, ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్పందించి సుమోటోగా స్వీకరించి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కొమ్మినేని శ్రీనివాస రావు,కృష్ణంరాజు చిత్రపటాలను తగలబెట్టారు. అనంతరం సర్పవరం పోలీస్ స్టేషన్ లో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు,ఎంపీటీసీ వెంకట లక్ష్మి, పలివెల గాయత్రి, గుత్తుల లక్ష్మి, పిల్లి వెంకట రమణమ్మ, వాసంశెట్టి కోమల కుమారి, సరోజ, భవాని, అనురాధ, లలిత నాగమణి, సరోజ, పిల్లి దుర్గా భవని, శ్యామల, సుజాత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### మండపేట పోలీస్ స్టేషన్‌లో...

**మండపేట:** అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్ణలిస్టులు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు సాక్షి ఛానల్ అధినేత భారతి రెడ్డిలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివారం మహిళలు మండపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతిని దేవతల నిలయంగా ప్రజలందరూ అభివర్ణిస్తుంటే దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ బ్యాచ్ ని ప్రజలు తిరస్కరించినా వారి నేర ప్రవృత్తిని మరోసారి చూపిస్తూ అమరావతి నిర్మాణానికి తమ భూములను ఇచ్చిన మహిళా మణులను అవమాన పరుస్తూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పవిత్రమైన అమరావతిపై సాక్షి ఛానల్లో జగన్ డైరెక్షన్ లేకుండా నీచాతినీచమైన దుష్ప్రచారం దాడి చేయటం జరుతుందా అని ప్రశ్నించారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సాక్షి డిబేట్‌లో ఒక నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానించడం దారుణం అన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇటువంటి వారిపైన మరియు సాక్షి ఛానల్ అధినేత భారతి రెడ్డి లపై చట్టపరమైన చర్యలు తీసుకోవటమే కాకుండా, ఈ విషయాన్ని ప్రచారం చేసిన సాక్షి టీవీ చానల్‌ను కూడా రద్దు చేసి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు వాకచర్ల వాసంతి, 4వ వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి, 10వ వార్డు కౌన్సిలర్ శిరంగి జ్యోతి, 11వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి, 12వ వార్డు కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి, 21వ వార్డు కౌన్సిలర్ చింతలపూడి దుర్గ, మందపల్లి సుధారాణి, మాజీ ఎంపిపి గోసాల సుజాత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వల్లూరి ఇందిరా రాణి, టీడీపీ నాయకులు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, అల్లూరి రామకృష్ణ చౌదరి, గుండు తాతరాజు, కొవ్వాడ అప్పన్నబాబు, చింతలపూడి సత్తిబాబు, వాకచర్ల గుప్తా, మహిళలు, తదితర్లు పాల్గొన్నారు.





### తాడేపల్లి గూడెంలో..

**తాడేపల్లిగూడెం:** టీడీపీ ఇంచార్జి భవన ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి సూచనల మేరకు సాక్షి టీవీ డిబేట్‌లో కృష్ణంరాజు వేశ్యల రాజధాని అమరావతి అంటూ వ్యాఖ్యానించినందుకు నిరసనగా తాడేపల్లిగూడెం సాక్షి పేపర్ ఆఫీస్ ఎదుట జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర మహిళా కమీషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాజధాని మహిళలను కించ పరుస్తూ వేశ్యల రాజధాని అంటూ మాట్లాడం దారుణమని వీరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి కృష్ణవేణి మాట్లాడుతూ రాజధాని అమరావతి పై అసభ్యంగా మాట్లాడిన కృష్ణం రాజు కొమ్మినేని శ్రీనివాసరావు పై కేసు నమోదు చేయాలని జగన్ సాక్షి యాజమాన్యం క్షమాపణ చెప్పాలని కోరారు అనంతరం సాక్షి దిన పత్రికలను తగుల బెట్టారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తమరాపు రమణమ్మ జిల్లా కార్యదర్శి రేవతి చిన్నాయమ్మ స్వర్ణ లత వరలక్ష్మి తాడేపల్లిగూడెం తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు కొల్లి రామావతి శ్రీరాముల విజయలక్ష్మి లింగంపల్లి స్వాతి మొండెం లీల నియోజకవర్గం తెలుగుమహిళలు పాల్గొన్నారు.

### తిరుపతిలో...

తిరుపతి, (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతిపై జగన్ మూకలు చేసిన వ్యాఖ్యలకు ఏపీజీ బీసీ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు తిరుపతి ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు చేశారు.



## మహిళలను కించపరిస్తే మూల్యం చెల్లించకా తప్పదు

**- బొజ్జల రిషితా రెడ్డి**

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్ళు పై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం, సాక్షి న్యూస్ ఛానల్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు కించపరిచే విధంగా మాట్లాడడం తగదని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పై చేసిన వాఖ్యలపై తెలుగు మహిళలతో కలిసి సీఐ గోపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఏపీ రాజధాని, అమరావతిని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని ఆకాంక్షిస్తూ, మహిళా రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఎన్డీఏ ప్రభుత్వానికి అందచేసారని గుర్తు చేశారు. రాజధానికి భూములు త్యాగం చేసిన మహిళల పట్ల సాక్షి ఛానల్ చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణంరాజు అసభ్యంగా,



అగౌరవంగా అమరావతి ఒక వేశ్యల రాజధాని మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. దీనికి వైసీపీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆమె హెచ్చరించారు. ఇంకా అదే తరహాలో ప్రవర్తిస్తే ఈసారి ఒక సీటు కూడా దక్కదని హెచ్చరించారు. మహిళలతో పెట్టుకుంటే మహిళల సత్తా ఏమిటో త్వరలోనే వైకాపా పార్టీకి, ఆ పార్టీ నాయకులకు చూపిస్తారని రిషిత రెడ్డి హెచ్చరించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతర కృషి

**దుగ్గుదూరులో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి సుభాష్**

**అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కృషి**

కాజులూరు, (చైతన్యరథం): భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగం అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆ మహనీయుని ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాలును మంత్రి సుభాష్ ఆదివారం ప్రారంభించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానంగా తిరుగుతున్నారంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ కృషి అని మంత్రి అన్నారు. తొలుత దుగ్గుదూరు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉన్నత విద్యతోనే స్థితి గతులు మారతాయని నిరూపించిన గొప్ప విద్యావంతుడు అంబేద్కర్ అన్నారు. స్త్రీలకు ఓటు హక్కు, కార్మికుల సంక్షేమం కోసం చట్టాల రూపకల్పన, రోజుకు 8 గంటల పని దినాలు, దేశ సమగ్రత కోసం కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా, నిమ్న జాతుల ఉద్ధరణ కోసం కృషి చేసి, యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదిని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత, కర్తవ్యం అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు సీఎస్ ఆర్ నిధులు కేటాయించడం జరిగిందని, కమిటీ సభ్యుల కోరిక మేరకు చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు అవసరమైన మరో రూ.5 లక్షలు నిధులు మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అంటారాని తనం, కుల వ్యవస్థ నిర్మూలన, సమాజంలో అందరూ సమానమే అనే నినాదంతో పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహనీయుని ఆదర్శాలు, ఆశయాలు మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో మనకోసం పొందుపరిచిన చట్టాలు, హక్కులు, విధులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. జనసేన పార్టీ ఇన్చార్జి పోలీశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్త్రీలకు ఓటు హక్కు, కార్మిక చట్టాలు, ప్రాథమిక హక్కులు, చదువు యొక్క ప్రాముఖ్యత తెలిపిన మహెూన్నత వ్యక్తిని, ఆయన ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యం అన్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి సుభాష్ ను, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ను గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి జ్యోతి కుమార్, స్థానిక నాయకులు సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, శంకర్ నారాయణ, అన్యం శ్రీరామ్, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఆ ఇద్దరినీ అరెస్టు చేయండి

మచిలీపట్నం, (చైతన్యరథం): అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల దుర్భాషలాడటమే కాకుండా సమాజం సిగ్గుపడే రీతి లో మహిళలను కించపరుస్తూ, అమరావతి వేశ్య లకు నిలయంగా ఉందనే వ్యాఖ్యలను చేస్తూ సాక్షి లైవ్ డిబేట్లో మాట్లాడిన కృష్ణరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులను అరెస్టు చేయాలని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలను ప్రోత్సాహించిన లైవ్ డిబేట్ ని కొనసాగించిన మరో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి టీవీ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని, అదేవిధంగా సిగ్గుపడే మాటలు మాట్లాడినప్పటికీ మద్దతిస్తూ వారి ఛానల్ లో టెలికాస్ట్ చేసిన సాక్షి మీడియా, పేపర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ రోజు కృష్ణా జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత గారి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో సాక్షి పేపర్ని దహనం చేయడం జరిగింది.

### జర్నలిస్టులు, కొమ్మినేనిలపై బందరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సాక్షి టీవీ ప్రతినిధులు కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరాజులు రాజధాని అమరావతి వేశ్య లకు నిలయంగా ఉందనే వ్యాఖ్యలను ఖండిస్తూ, వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, సాక్షి టీవీ యాజమాన్యం బారతీరెడ్డి, జగన్ రెడ్డి లు రాష్ట్ర మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అనంతరం బస్ స్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద సాక్షి పత్రిక పేపర్లు తగలపెట్టారు ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, రాష్ట్ర మహిళా నాయకురాలు యార్లగడ్డ సుచిత్ర,లంకిశెట్టి నీరజ,మల్లంపాటి, విజయలక్ష్మి,మేడసాని రత్నకుమారి, పాలపర్తి పద్మజ, వసంత కుమారి, త్రిపుర తెలుగు మహిళలు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# పేద పిల్లలకు డిజిటల్ విద్యనందించడమే నా డ్రీమ్

### మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేదలు తమ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో వారు పడుతున్న ఇబ్బందులను దగ్గర్నుంచి చూశానని ప్రతి స్టూడెంట్‌కి నాణ్యమైన విద్యను అందించాలని వీఆర్‌హైస్కూలను తీర్చిదిద్దుతున్నానని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పేద పిల్లల కోసం సిద్ధమవుతున్న వీఆర్ హైస్కూలును చూసేందుకు మంత్రితోపాటు పలువురు టీడీపీ మహిళలు వచ్చారు. ప్లేగ్రౌండ్ లో ఉన్న ఎక్విప్మెంట్స్ ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వీఆర్ హైస్కూల్ రూపురేఖల్ని మంత్రి మార్చేశారు అంటూ అభినందనలు తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన విఆర్ హైస్కూల్ లో తన విద్యాభ్యాసం జరిగిందని అయన గుర్తు చేసుకున్నారు. ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చిన విఆర్ హైస్కూల్ను గత ప్రభుత్వం మూసేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని మరో వారం రోజుల్లో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. కుమార్తె షరిణి ఈ బాధ్యతలు చూసుకుంటున్నారని ఆయన మీడియాకు తెలిపారు. చదువులతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు చాలా అవసరం అని అందుకే ప్లేగ్రౌండ్ ని కూడా సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. తన కుమార్తె షరిణి 20 నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ కార్తీక్ ,కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ల ఇంచార్జులు, టీడీపీ మహిళలు పాల్గొన్నారు.

# సింహపురిలో గర్జించిన తెలుగుమహిళలు

### నగరంలో భారీ ర్యాలీ నిర్వహించిన టీడీపీ శ్రేణులు

### తప్పుడు రాతల సాక్షి, కారుకూతల జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నెల్లూరు, చైతన్యరథం): అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణించటంపై తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని గాంధీ బొమ్మ నుంచి వీఆర్సీ వరకూ తెలుగు మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నల్ల చీరలు ధరించి కదం తొక్కిన మహిళామణులు ముందుకు నడిచారు. మహిళల ఆత్మాభిమానం దెబ్బతినేలా సాక్షిని ప్రోత్సహిస్తున్న జగన్ మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ వారంతా డిమాండ్ చేశారు. ఖబడ్దార్ జగన్ అంటూ నినాదాలతో మహిళా మణులు నిరసనలు హోరెత్తించారు. అనంతరం తప్పుడు రాతలు రాసిన సాక్షిపై, తప్పుడు కూతలు కూసిన జర్నలిస్ట్ కృష్ణం రాజు, డిబేట్ నడిపిన కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వన్ టౌన్ పీఎస్‌లో మహిళలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర టీడీపీ మహిళా అధ్యక్షురాలు రేవతి మాట్లాడుతూ మహిళలని కించపరిచేలా వ్యవహరించిన జగన్ అండ్కో ని శిక్షించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లు రాక్షసపాలన సాగించారని మండిపడ్డారు. దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు మహిళల మనోభావాలను కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. జగన్ తనం బృందంతో కారుకూతలు కుయిస్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కొందరు కుట్రలు పన్నుతున్నారన్నారు. పదకొండు సీట్లకే ప్రజలు పరిమితం చేసినా జగన్‌కి ఇంకా బుద్ధి రాలేదంటూ తనదైన శైలిలో మాట్లాడారు. వైఎస్సార్సీపీ తీరు మారకుంటే నెక్స్ట్ ఒక్క సీటు కూడా రాదన్నారు. మహిళలను కించపరిచే మాటలు మానకుంటే నాలుకలు తెగకోస్తామంటూ హెచ్చరించారు. ఏపీ పై విషం కక్కుతున్న సాక్షిపేపర్, టీవీ లను బాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , నగర అధ్యక్షుడు మామిడాల మధు , టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి.. కార్పొరేటర్లు టీడీపీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.







# వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు

### - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెల్లడి

### - ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత

నెల్లూరు, (చైతన్యరథం): వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. ప్రతి గ్రామానికి వైద్యులను పంపి కంటి పరీక్షలు చేయిస్తామన్నారు. అవసరం అయినవారికి ఆపరేషన్స్ కూడా చేయించే బాధ్యత తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం పదిమంది దివ్యాంగులకు వీపీ ఆర్ నివాసంలో ట్రై సైకిల్స్ అందజేశారు. ట్రై సైకిల్స్ అందుకున్న వారిలో అనంతసాగరం, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, జలదంకి, నెల్లూరు సిటీ, రూరల్ మండలాలకు చెందిన దివ్యాంగులు ఉన్నారు. ట్రై సైకిల్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులను ఆదుకుంటున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఎంత మంది దివ్యాంగులు ఉన్నా ప్రతి ఒక్కరికీ ట్రై సైకిల్ ఇస్తామన్నారు. ఎవరైనా మిస్ అయి ఉంటే తప్పకుండా తమను సంప్రదించాలని తెలిపారు. అలాగే ట్రై సైకిల్స్ తీసుకున్నవారిలో ఎవరికైనా ఇబ్బందులు వస్తే తమ సంప్రదించాలని, మెయిటెనన్స్ కూడా ఫౌండేషన్ తరపున చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కంభంలో రగిలిన తెలుగు మహిళలు

కంభం, (చైతన్యరథం): జర్నలిస్టు కృష్ణంరాజు డిబేట్ నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసులు సాక్షి యాజమాన్యం మీద క్రిమినల్ కేసు బుక్ చేసి జైలుకు పంపాలని కంభం మండల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు కంభం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి కంభం టౌన్ మహిళా నాయకురాలు ఆరేపల్లి సుభాషిని కందుల పురం నాయకురాలు గొట్టిముక్కల మహాలక్ష్మి విద్యా కమిటీ చైర్మన్ చింతల బోయిన విజయలక్ష్మి అర్ధవీడు తెలుగు మహిళా నాయకురాలు కత్తి భారతి మండల తెలుగు మహిళలు పాల్గొన్నారు



# సస్యశ్యామల సింహపురి సాధకుడు ఆనం వెంకటరెడ్డి

**- ఆనం కుటుంబంతో ప్రత్యేక అనుబంధం**
**- సమైక్యవాదాన్ని ఆనాడే వినిపించిన వెంకటరెడ్డి**
**- జిల్లా ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయిన నేత**
**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి**



నెల్లూరు, (చైతన్యరథం): జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత ప్రజా నాయకులు, అందరికీ ఆప్తులు ఆనం వెంకటరెడ్డిగారికే చెందుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు రామలింగాపురం సర్కిల్‌లో ఆనం వెంకటరెడ్డి కాంస్య విగ్రహాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు




పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆనం వెంకటరెడ్డి విగ్రహావిష్కరణకు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఎంపీ వేమిరెడ్డి గుర్తు చేసుకున్నారు. 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారని, ఆ కార్యక్రమంలో తాను కూడా భాగం అయ్యానన్నారు. అనంతరం ఫ్లై ఓవర్ నిర్మాణం నేపథ్యంలో తాత్కాలికంగా తొలగించారన్నారు. ప్రస్తుతం మళ్లీ నూతన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తామంతా ఆప్యాయంగా పిలుచుకునే వెంకుబాబు విగ్రహావిష్కరణ చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. మా కుటుంబానికి, మా తండ్రి శివకోటారెడ్డితో ఆనం వెంకటరెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వీఆర్ కళాశాలను అభివృద్ధి చేయడంలో వెంకుబాబు ఎంతో చొరవ చూపారన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేస్తూ సోమశిల ప్రాజెక్టు దగ్గరి నుంచి ఉదయగిరిలో గండిపాలెం ప్రాజెక్టు, రాళ్లపాడు వంటి ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. నెల్లూరు నియోజకవర్గం నుంచి 1972లో ఎమ్మెల్యేగా ఎన్నికై అనేక ఉన్నత పదవులు అధిరోహించారని గుర్తు చేశారు. జిల్లా సహకార బ్యాంక్ సభ్యులుగా, నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్‌గా విశేష సేవలు అందించారన్నారు. పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు వంటి ముఖ్యమంత్రుల కేబినెట్‌లో కీలక పాత్ర పోషించారని, 1973లో హోం మంత్రిగా, 1974 నుంచి 1978 వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. 1975లో నాటి సీఎం జలగం వెంగళరావుతో సోమశిల ప్రాజెక్టుకు శంకుస్థాపన, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకోసం గండిపాలెం ప్రాజెక్టు వంటివి తీసుకువచ్చారని చెప్పారు. 1972లో జై ఆంధ్ర ఉద్యమంలో ఉద్యమకారులు.. వెంకటరెడ్డిపై దాడి చేసి జై ఆంధ్ర అనాలని డిమాండ్ చేస్తే.. ఆయన సమైక్యాంధ్ర అని నినాదాలు చేశారని, రాష్ట్రం విడిపోకూడదని అప్పట్లోనే ఆయన భావించారన్నారు. 1983లో అన్న ఎన్‌టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే.. వెంకటరెడ్డిని ఆత్మకూరు, రామనారాయణరెడ్డిని నెల్లూరు అభ్యర్థులుగా పోటీ చేయించి



గెలిపించారని వివరించారు. ఆనం వెంకటరెడ్డి వారసులుగా ఆనం వివేకానందరెడ్డి , ఆనం రామనారాయణరెడ్డి సేవలు అందించారు. ప్రస్తుతం రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి సమర్థవంతంగా పనిచేస్తున్నారు. ఆనం వెంకటరెడ్డి ఆశయాలకు అనుగుణంగా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సహకారంతో ఎంపీగా తాను కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొంగూరు నారాయణ ఆనం వెంకటరెడ్డి జీవిత చరిత్రకు సంబంధించి పుస్తకాన్ని ఆవిష్కరించిన తొలిప్రతిని ఎంపీ గారికి అందించారు. ఆత్మకూరు నియోజకవర్గ పోలీసు విభాగానికి ఆత్మకూరుకు చెందిన పలువురు దాతలు సమకూర్చిన ఆరు వాహనాలను ఎస్పీ కృష్ణ కాంత్‌కు అందించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, ఆనం అభిమానులు పాల్గొన్నారు.



# కావలి మున్సిపాలిటీని గెలిచి సీఎం చంద్రబాబుకు బహుమతిగా ఇద్దాం

**- నా జీవితం తెలుగుదేశం పార్టీకి అంకితం**
**- నా గెలుపు కోసం కష్టపడిన ఏ ఒక్కరినీ వదులుకోను**
**- కూటమి ప్రభుత్వం వార్షికోత్సవ ఆత్మీయ సమావేశం**
**- కావలిని కాపు కాస్తా : ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, (చెతన్యరథం): కావలి మున్సిపాలిటీలోని 40 కి 40 వార్డులు గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇద్దామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కూటమి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో ఆదివారం టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సొంతంగా కావలిలో మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోలేదని తెలిపారు. 2024 ఎన్నికల్లో కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ రావడం జరిగిందని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల కృషి ఎనలేనిదని తెలిపారు. ఇదేవిధంగా రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మునిసిపాలిటీని కైవసం చేసుకుందామని తెలిపారు. కావలి పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యక్రమంలో బిజెపి, జనసేన నాయకులను కలుపుకొని పోదామని,



వారికి ప్రాధాన్యత ఇద్దామని తెలిపారు. కావలి పై చంద్రబాబుకు ప్రత్యేకమైన ప్రేమ ఉన్నదని, అందుకే అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. 75 ఏళ్ల వయసులో దేశం కోసం మోడీ, రాష్ట్రం కోసం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. నాకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేని చేసిన చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదని, నా జీవితం తెలుగుదేశం పార్టీకి అంకితం అని తెలిపారు. పార్టీని బలోపేతం చేసుకుంటూ లోకేష్ ను ముఖ్యమంత్రి గా చేసుకొని ఋణం తీర్చుకుంటానని తెలిపారు. 2024 ఎన్నికల్లో నా గెలుపు కోసం కష్టపడిన ఏ ఒక్కరిని వదులుకోనని తెలిపారు. నేను కష్టాల్లో ఉన్న సమయంలో చిన్న సహాయం చేస్తేనే మర్చిపోలేనని అలాంటిది రెండు నెలల పాటు నా ఎన్నికల కోసం కష్టపడిన నాయకులను కార్యకర్తలను ఎలా మర్చిపోగలనని అన్నారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారం లో ఉంటామని, రాత్రి 7 గంటలు తరువాత నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను స్వయంగా తెలుపుకోవచ్చని తెలిపారు. రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ ఉన్నానని, మీ ప్రోత్సాహం కూడా అవసరమని తెలిపారు. వ్యాపారాలను సైతం పక్కన పెట్టి ప్రజాసేవ చేస్తున్నానని, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం పార్టీ స్టేనుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, విధ్వంసం నుండి అభివృద్ధి వైపుకు రాష్ట్రాన్ని తీసుకువస్తున్నారని తెలిపారు. కావలిని కాపు కాస్తానని, ముఖ్యమంత్రి సహకారం తో కావలి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని తెలిపారు. దగదర్తి నుండి కొంతమంది నాయకులు, కావలి నుండి కొంతమంది నాయకులు త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నారని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలోనే వారిని పార్టీలో చేర్చుకోవడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి విటల్, సిద్దు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# జగన్‌ను ఓడించాం.. ఇక సాక్షిని మూయిస్తాం

**సాక్షి, జగన్ మూకలపై చర్యలు తీసుకోవాలి**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన రాప్తాడు తెలుగు మహిళలు**

**మహిళల్ని అవమానించిన వారికి బుద్ధి చెబుతాం**

రాప్తాడు, (చైతన్యరథం): వైఎస్సార్సీపీ అధినేత జగన్‌కు చెందిన సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళలు రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అమరావతి మహిళల్ని కించపరిచారంటూ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సాక్షి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్లేషకుడు కృష్ణంరాజులు చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి వివరించారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న ఈ ఇద్దరు తీవ్ర వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది కేవలం ఆ ప్రాంత మహిళలకే



కాకుండా మొత్తం రాష్ట్రంలో ఉన్న మహిళల్ని కించపరిచేలా ఉందని వారన్నారు. కొమ్మినేనితోపాటు కృష్ణంరాజుల మీద కేసులు నమోదు చేయాలన్నారు. సాక్షి ఛానల్ నిర్వహిస్తున్న భారతి రెడ్డిపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం ఉదయం లైవ్ డిబేట్లో నోరుపారేసుకున్నారు. అమరావతిని ఏ విధంగా సెక్స్ వర్కర్లకు నిలయం వ్యాఖ్యానిస్తారా అని ప్రశ్నించారు. సాటి మహిళలను అగౌరవపరుస్తుంటే ఖండించకుండా ఉన్నందుకు భారతిరెడ్డి కూడా బాధ్యురాలేనని, ఆమె కూడా మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఐదేళ్లు అమరావతి ఉద్యమం చేసి వైసీపీకి 11 సీట్లు మాత్రమే వచ్చేటట్టు చేసి సత్తా చాటామని, ఇప్పుడు సాక్షి చానల్ మూసే వరకు మరో ఉద్యమం చేపడతామని మహిళలు ప్రకటించారు. కొమ్మినేని, కృష్ణంరాజుతో పాటు భారతి రెడ్డిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ ఛానల్ ప్రసారాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



# స్ఫూర్తి ప్రదాత రామోజీరావు

**మీడియా రంగానికి మెరుగులు దిద్దిన మహోన్నత వ్యక్తి**

**పత్రికా రంగానికి ఆయన మరణం తీరని లోటు..ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, (చైతన్యరథం): ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జీవితం స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రామోజీరావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన అంచలంచెలుగా ఎదిగి ఒక సామ్రాజ్యాన్ని సృష్టించారన్నారు. వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా సమాజంలో అత్యంత బాధ్యతాయుతమైన పత్రికా రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారని అన్నారు. బ్లాక్ అండ్ వైట్ పేపర్ కాలం నుంచి ప్రతి పేజీ కలర్ వచ్చేలా చేశారన్నారు. వివిధ భాషల్లో కూడా ఛానళ్లను తీసుకొచ్చారన్నారు. అన్నదాత వంటి సంచికల ద్వారా రైతాంగానికి ఒక దిక్సూచిగా మార్చారన్నారు. దేశంలోనే అత్యద్భుతమైన రామోజీ ఫిలిం సిటీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. సమాజంలో చెడుపై పోరాడుతూ జీవితమంతా విలువలతో బ్రతికారన్నారు. ఆయన ఎప్పటికీ పత్రికా, వ్యాపార రంగానికి స్ఫూర్తిదాయకంగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# భారతీ, జగన్‌లు క్షమాపణ చెప్పాలి

**తెలుగుమహిళల డిమాండ్, సాక్షి పత్రికల దగ్ధం**

పెనుకొండ, (చైతన్యరథం): అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల దుర్భాషలాడటమే కాకుండా సమాజం సిగ్గుపడే రీతిలో మహిళలను కించపరుస్తూ, అమరావతి వేశ్య లకు నిలయంగా ఉందనే వ్యాఖ్యలను చేస్తూ సాక్షి లైవ్ డిబేట్లో మాట్లాడిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులను అరెస్టు చేయాలని తెలుగు మహిళలు డిమాండ్‌చేశారు. ుహిళలను కించపరిచే వ్యాఖ్యలను ప్రోత్సాహించిన లైవ్ డిబేట్ ని కొనసాగించిన మరో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి టీవీ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని, కేసు నమోదు చేయాలనిజఈ రోజు పెనుకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా సిగ్గుపడే మాటలు మాట్లాడినప్పటికీ మద్దతిస్తూ వారి ఛానల్ లో టెలికాస్ట్



చేసిన సాక్షి మీడియా, పేపర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు, టీడీపీ మండల కన్వీనర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు , మహిళలుఅదేవిధంగా పెనుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలొ జరిగిన మీడియా సమావేశంలో పలువురు తెదేపా, ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడుతూ సాక్షి టీవీ ప్రతినిధులు కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరాజులు రాజధాని అమరావతి వేశ్య లకు నిలయంగా ఉందనే వ్యాఖ్యలను ఖండిస్తూ, వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, సాక్షి టీవీ యాజమాన్యం భారతీరెడ్డి, జగన్ రెడ్డి లు రాష్ట్ర మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సాక్షి పత్రిక పేపర్లు తగలపెట్టారు ఈ కార్యక్రమంలో బొక్సంపల్లి రామకృష్ణప్ప, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,టిడిపి పెనుకొండ మున్సిపాలిటీ కన్వీనర్ శ్రీరాములు, పెనుకొండ రూరల్ మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్, రొద్దం మండల కన్వీనర్ నరహరి, గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అనుసూయమ్మ, పెనుకొండ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, బీజేపీ నాయకులు రామకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఉత్తమ రెడ్డి, టైలర్ ఆంజినేయులు తదితరులు ప్రసంగించారు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# సాక్షి కార్యాలయాన్ని తాకిన తెలుగు మహిళల ఆగ్రహ జ్వాల

**అమరావతి మహిళలపై వ్యాఖ్యల మీద సాక్షి ఆఫీస్ వద్ద ఆందోళన, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో నిరసన చేపట్టిన తెలుగు మహిళలు, సాక్షి ఆఫీస్ ఎదుట పేపర్లు దహనం చేసిన తెలుగు మహిళలు, కార్యాలయంకి ఉన్న సాక్షి అక్షరాలను తొలగించే ప్రయత్నం, అడ్డుకున్న పోలీసులు.. తెలుగు మహిళల అరెస్ట్, కొమ్మినేని, జర్నలిస్ట్ కృష్ణంరాజు క్షమాపణలు చెప్పాలి.. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

అనంతపురం, (చైతన్యరథం): అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబేట్లో చేసిన వ్యాఖ్యల మీద అనంతపురంలో తెలుగు మహిళలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి యాజమాని అయిన భారతి రెడ్డితోపాటు ఇలాంటి వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళలు ఇవాళ సాక్షి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. సాక్షి ప్రతులను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయానికి ఉన్న సాక్షి అక్షరాలను తొలగించేందుకు ప్రయత్నించారు. ఇంతలో పోలీసులు కలుగజేసుకొని వారిని అడ్డుకున్నారు. తెలుగు మహిళల్ని అక్కడి నుంచి అరెస్టు చేసి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్వినిలు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన తల్లుల గురించి ఇంత నీచంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్ యజమాని భారతి రెడ్డి కూడా ఒక మహిళేనని ఆమెకు కూడా ఇద్దరు బిడ్డలు ఉన్నారని, మహిళల



పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిని ఎలా ప్రోత్సహిస్తారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తన అక్రమ సంపాదనతో సాక్షిని స్థాపించి ఇలా మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మీద కక్షతోనే సాక్షి మొదటి నుంచి వార్తలు రాస్తోందని ఇప్పుడు మరింత బరితెగించి మహిళలను కించపరిచేలా జర్నలిస్టులతో వ్యాఖ్యలు చేయించారన్నారు. యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం చాలా ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. అనంతరం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు వైయస్ భారతి, కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజులపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సుమలత, మహేశ్వరి, చరిత, మాధవి, అయేషా, వెంకటలక్ష్మి, వరాలమ్మ, ఫరీద, సరోజమ్మ, సద్దల శకుంతల, పావురాల రమాదేవి, తెలుగుమహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2026లో తమిళనాట బీజేపీ గెలుపు



తమిళనాట అధికార డీఎంకే అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్ని వాగ్దానాలు అమలు చేశారో జాబితా ఇవ్వాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సవాలు చేశారు. వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని కూటమి విజయం సాధించడం

◆ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

తథ్యమని అన్నారు. అవినీతి డీఎంకే పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పశ్చిమబెంగాల్‌లోనూ కమలం పార్టీ సత్తా చాటుతుందన్నారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండలస్థాయి కార్యకర్తలతో మధురైలో ఆదివారం నాడు జరిగిన సమావేశంలో అమిత్‌షా ప్రసంగించారు.

**మోదీ నిధులు ప్రజలకు చేరడం లేదు..**

అధికార డీఎంకే అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్ని వాగ్దానాలు అమలు చేశారో జాబితా ఇవ్వాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సవాలు చేశారు. తమిళంలో ఇంజినీరింగ్ విద్యతో సహా హైయర్ ఎడ్యుకేషన్‌ను పట్టుంచుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం మరణాల నుంచి టీఏఎస్ఎంఏసీలో రూ.39,000 కోట్ల స్కామ్ వరకు డీఎంకే 100 శాతం విఫల ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం కేంద్ర నిధులను దుర్వినియోగం చేసిందని, కీలకమైన అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రధాని మోదీ పంపించే నిధులు తమిళనాడు ప్రజలకు చేరడం లేదని, వాటిని డీఎంకే దారి మళ్లిస్తోందని ఆరోపించారు.

**ఎన్నికల కదనరంగం**

రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ కార్య కర్తలందరికీ చాలా కీలకమని, ప్రతిఒక్కరూ చేతులు పైకెత్తి విజయసంకల్పం చేయాలని అమిత్ షా ఉత్తే జపరిచారు. బీజేపీ ఇటీవల సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ.. ఒడిశాలో గెలిచామని, హర్యానాలో అధికారాన్ని నిలుపుకున్నామని, 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చామని చెప్పారు. జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడుకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుందంటూ డీఎంకే ఆందోళనపై మాత్రం అమిత్‌షా ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

# లిఖితపూర్వకంగా కోరితే స్పందిస్తాం





**రాహుల్ వ్యాఖ్యలపై ఈసీ**

న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభా విపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమాల్లో చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ స్పందించింది. లిఖిత పూర్వకంగా ఆయన ఫిర్యాదు చేస్తేనే ఎన్నికల కమిషన్ స్పందించగలదని కమిషన్ వర్గాలు ఆదివారం నాడు తెలిపాయి. ఎన్నికల అనంతరం మేలో ఆరు జాతీయ పార్టీలతో వేర్వేరుగా ఎన్నికల కమిషన్ సమావేశాలు జరిపిందని, షెడ్యూల్ ప్రకారం మే 15న కాంగ్రెస్ పార్టీతో సమావేశం ఉండగా ఆ సమావేశాన్ని కాంగ్రెస్ రద్దు చేసుకున్నట్టు వివరించాయి.

ఎన్నికల కమిషన్‌పై రాహుల్ గాంధీ శనివారం నాడు విమర్శలు ఎక్కుపెట్టారు. తీవ్రమైన అంశాలపై ఈసీ జవాబులు దాటవేస్తోందని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్-ఫిక్సింగ్ జరిగిందని, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం కావచ్చని పేర్కొన్నారు. మహారాష్ట్రతో సహా ఇటీవల అన్ని రాష్ట్రాల్లో జరిగిన లోక్‌సభ, విధానసభల సమగ్రమైన డిజిటల్, మెషీన్-రీడబుల్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని, మహారాష్ట్ర పోలింగ్ బూత్‌ల్లోని సాయంత్రం 5 గంటల తర్వాత సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయా లని రాహుల్ డిమాండ్ చేశారు.

**సీసీటీవీ ఫుటేజ్‌పై...**

మహారాష్ట్రలోని పోలింగ్ స్టేషన్లలో సాయంత్రం వేళ తీసిన సీసీటీవీ ఫుటేజ్ మాయమైందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ వర్గాలు స్పందించాయి. ఈసీ ప్రోటోకాల్ ప్రకారం వాటిని భద్రపరుస్తారని, ఎన్నికల పిటిషన్ దాఖలైతే సంబంధిత హైకోర్టు దానిని పరిశీలిస్తుందని తెలిపారు. 'ఎన్నికల ప్రక్రియ సమగ్రత, ఓటర్ల ప్రైవసీ దృష్ట్యా ఇదంతా జరుగుతుంది. ఓటర్ల ప్రైవసీపై దాడి చేయాలని రాహుల్ గాంధీ ఎందుకుకుంటున్నారు?. ఎలక్టోరల్ చట్టాలను పరిరక్షించడం ఈసీ బాధ్యత' అని సీనియర్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. రిగ్గింగ్ ఆరోపణలపై చట్టపరమైన మార్గాలను అనుసరించవచ్చని ఆయన సూచించారు.

# ఈవెంట్ మేము నిర్వహించలేదు..
# నన్ను ఆహ్వానించారు: సిద్ధరామయ్య



బెంగళూరు: చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారం నాడు మీడియాతో మాట్లాడారు. తనను ఈవెంట్‌కు ఆహ్వా నించడం వల్లే వెళ్లానని, గవర్నర్ కూడా ఈ ఈవెంట్‌కు వస్తున్నట్టు వారు తెలియజేశారని అన్నారు. 'కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) కార్యదర్శి, కోశాధికారి నన్ను కలిసి ఈవెంట్‌కు రావాలని ఆహ్వానించారు. ఈ ఫంక్షన్‌ను మేము నిర్వహించలేదు, కేఎస్‌సీఏనే నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు గవర్నర్ కూడా వస్తున్నట్టు వారు తెలియజేశారు. అందుకే వెళ్లాను' అని సీఎం తెలిపారు. కాగా, రాష్ట్ర పోలీసులు స్టేడియం వద్ద తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందని విమర్శలు రావడంతో సిటీ పోలీస్ చీఫ్ సహా ఆ శాఖలోని పలువురు ఉన్నతాధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేయాల్సిందిగా సిట్‌ను ఆదేశించింది. దీనికి ముందు హైకోర్టు రిటైర్డ్ జడ్జి మైఖేల్ కన్హాతో దర్యాప్తునకు ఏకసభ్య కమిషన్‌ను కూడా నియమించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మార్కెటింగ్ హెడ్, డీఎన్ఏ ఈవెంట్ మేనేజిమెంట్ కంపెనీ స్టాఫర్స్ సహా నలుగురిని గత శుక్రవారం అరెస్టు చేయగా.. 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది.

# ముదురుతున్న తొక్కిసలాట వివాదం





**◉ సీఎంపై గవర్నర్‌కు ఫిర్యాదు**

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై కర్ణాటక ప్రభుత్వం పలు సస్పెన్షన్లు, సిఐడీ దర్యాప్తునకు ఆదేశించినప్పటికీ నిరసనల దాడి తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు విధాన సౌధలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆదివారం నిరసనలు తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేసారు. ఇదే సమయంలో, ముఖ్యమంత్రి సిద్దరామయ్యపై గవర్నర్ గిరీష్‌కుమార్‌కు బెంగళూరు నివాసి ఒకరు ఫిర్యాదు చేశారు. సీఎం నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతికి దారితీసిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

బెంగళూరులోని కొట్టిగేపల్య నివాసి అయిన గిరీష్‌కుమార్ ఈ ఫిర్యాదు చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవంలో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రి ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించారని, తగినంత భద్రతా చర్యలు తీసుకోకుండానే ఆయన ప్రజలను ఆహ్వానించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఆర్‌సీబీ వంటి ప్రైవేట్ క్రికెట్ ఫ్రాంచైజ్ కోసం గ్రాండ్ రెసెప్షన్‌కు ఆతిథ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని గిరీష్ కుమార్ ప్రశ్నించారు. ఐపీఎల్ అనేది కమర్షియల్ వెంచర్ అని, ఇందులో నేషనల్ ప్రైడ్ కంటే లాభాల ఉద్దేశమే ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులను ఫ్రాంచైజ్‌లు కొనుగోలు చేసి డబ్బులు కోసం ఆటలు నిర్వహిస్తుంటాయని, దేశం కోసమో, రాష్ట్రం కోసమో కాదన్నారు. ఇలాంటి సెలబ్రేషన్లను నేషనల్ హీరోలైన సైనికులకో, ఒలంపిక్ అథ్లెట్ల కోసమో చేసే సెలబ్రేషన్స్‌తో పోల్చకూడదన్నారు. ఆర్‌సీబీ టీమ్‌కు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సిన అవసరం కూడా లేదని ఆయన అన్నారు. పౌరులను కాపాడే బాధ్యతలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇందుకు బాధ్యులను గుర్తించాలని ఆ ఫిర్యాదులో గిరీష్ కుమార్ కోరారు.

# లలితా జువెలరీ రూ.1700 కోట్ల తొలి ఐపీఓ

దేశంలోని ప్రముఖ బంగారు నగల వ్యాపార సంస్థ లలితా జువెలర్స్ ఐపీవో కి రాబోతోంది. ఇటీవలి కాలంలో బాగా పేరెనికగన్న ఆభరణాల విక్రయ సంస్థ అయిన లలితా జువెలరీ మార్ట్ తొలి పబ్లిక్ ఆఫర్ ఇష్యూ ద్వారా దాదాపు రూ.1700 కోట్లు సమీకరించాలనుకుంటోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమికంగా పత్రాలు దాఖలు చేసింది. తద్వారా ఈ సంస్థ కొత్తగా రూ.1200 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు జారీ చేస్తుంది. ఇదే కాకుండా ఓఎఫ్ఎస్ (ఆఫర్ ఫర్ సేల్) కింద సంస్థ ప్రమోటార్ అయిన కిరణ్ కుమార్ జైన్(గుండు అంకుల్) రూ.500 కోట్ల విలువైన తన షేర్లు విక్రయించాలని తలపెట్టారు. ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా సమీకరించే నిధులను కొత్తగా 12 స్టోర్ల ఏర్పాటు చేయడానికి ఉపయోగిస్తారు. కొంత మొత్తాన్ని ఇతర కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటారు. ఇష్యూ తర్వాత ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఈ, బీఎస్ఈల్లో నమోదు చేస్తారు. ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఈక్విరస్ కేపిటల్ ఈ ఐపీఓకు లీడ్ మేనేజర్లుగా, ఎంయూఎఫ్‌జీ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్‌గా ఈ ఐపీవో క్రతువును నిర్వహిస్తాయి. కాగా, లలితా జువెలర్స్‌కు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 56 రిటైల్ షోరూంలు ఉన్నాయి. ఈ సంస్థ చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. 2022- 24 మధ్య ఈ సంస్థ ఆదాయాల్లో ఏటా 43.62% వృద్ధి నమోదైంది. సంస్థకు కొంతమేర అప్పులు కూడా ఉన్నాయి. ఇప్పటికే మన స్టాక్ మార్కెట్లో నమోదైన ఈ తరహా సంస్థల్లో టైటన్ ఇండియా, కళ్యాణ్ జువెలర్స్, పీసీ జువెలర్స్, పీఎన్ గాడ్గిల్ జువెలర్స్, తంగమలై, టీబీజడ్ ప్రముఖంగా ఉన్నాయి.

# బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తా: చిరాగ్

న్యూఢిల్లీ: ఈ ఏడాది చివర్లో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు వస్తున్న ఊహాగానాలకు కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ తెరదించారు. బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. బీహార్ ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నాను. నేను రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడిని. ఆయన కలలను సాకారం చేసేందుకు పాటుపడతాను. బీహార్, బీహార్ ప్రజల అభివృద్ధికే నా తొలి ప్రాధాన్యం' అని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. ఎక్కడ్నించి పోటీ చేయాలనేది ప్రజలే నిర్ణయిస్తారని, ఏ రాజకీయ నిర్ణయం తీసుకున్నా అది రాష్ట్రం, రాష్ట్ర ప్రజలను దృష్టిపెట్టుకునే తీసుకుంటానని చెప్పారు.

# ట్రంప్‌పై తిరుగుబాటు



## ఆందోళనకారులపై ఫైరింగ్.. అమెరికాలో హై టెన్షన్

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఫెడరల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్రమ వలసదారులను పంపించడానికి ప్రయత్నించారు. ఇది తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. దీనిని అణిచివేయడానికి ట్రంప్ 2 వేల మంది నేషనల్ గార్డ్స్‌ను పంపించారు. దాంతో లాస్ ఏంజెలెస్‌లో నిరసనలు తీవ్రమౌతున్నాయి. ఫెడరల్ అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలు అక్కడ ఉద్రిక్తతలకు దారి తీశాయి. తనిఖీలను అడ్డుకోవడానికి స్థానికులు ప్రయత్నించారు. వందల మంది ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. రెండురోజులైనా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. 2 వేల మంది నేషనల్ గార్డ్ సైనికులను అక్కడ మోహరించారు. ఈ విషయమై నిరసనకారులను ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ తమ బాధ్యతలను నిర్వర్తించలేరు. అందుకే ఫెడరల్ ప్రభుత్వం జోక్యం చేసుకుందని అన్నారు.

## ఆస్పత్రి కింద సొరంగం..

గాజా పరిధి ఖాన్ యూనిస్‌లోని ఓ ఆసుపత్రి కింద పెద్ద సొరంగాన్ని ఇజ్రాయెల్ సైనికులు గుర్తించారు. యూరోపియన్ హాస్పిటల్ కాంపౌండ్ కింద ఉన్న ఈ సొరంగాన్ని .. హమాస్ కార్యకర్తలకు కమాండ్ కంట్రోల్ కేంద్రంగా, ఇజ్రాయెల్ దళాలపై దాడులను సమన్వయం చేయడానికి వాడుకున్నట్లు చెబుతున్నారు. ఇజ్రాయెల్ సైనికులు ఈ సొరంగంలోకి వెళ్లి వీడియో తీశారు. లోపల అనేక గదులు కనిపించాయి. అలాగే అనేక కమాండ్ కంట్రోల్ రూములు, ఆయుధాలు, అదనపు నిఘా తదితర అనేక సామగ్రి ఈ సొరంగంలో కనిపించింది. హమాస్ ఉగ్రవాద ప్రయోజనాల కోసం గాజాలోని ఆసుపత్రులపై దాడులకు తెగబడుతున్నారని ఐడీఎఫ్ తెలిపింది. 2023లో గాజాలోనే ఓ పెద్ద ఆస్పత్రి కింద హమాస్ సొరంగాన్ని కనుగొన్నట్లు చెప్పారు. అయితే ఆ సొరంగం ప్రస్తుతం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ మార్గదర్శకత్వంలో గోలాని బ్రిగేడ్, యాహలోమ్ యూనిట్, ప్రత్యేక దళాల ఆపరేషన్ సమయంలో ఈ తాజా సొరంగాన్ని గుర్తించామని ఇజ్రాయెల్ తెలిపింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఇజ్రాయెల్ డిఫెన్స్ అకాడమీ శనివారం తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది.

# అలా చేస్తే ఊరుకోను..

- మస్క్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్..



ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య గొడవలు రోజు రోజుకు పెరుగుతూ పోతున్నాయి. ఒకరిపై ఒకరు మీడియా, సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిని దెబ్బ కొట్టడానికి మరొకరు ఎత్తులు వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే మస్క్ కొత్త పార్టీ పెట్టడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే పార్టీ పేరును కూడా ప్రకటించారు. అదే ఊపులో మస్క్ మరో దెబ్బ కొట్టడానికి సిద్ధమయ్యారు. ఈ సారి రిపబ్లిక్ పార్టీకి చెందిన వారిని టార్గెట్ చేశాడు. స్పెండింగ్ బిల్లుకు ఓటు వేసిన రిపబ్లికన్స్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధమయ్యారు. స్పెండింగ్ బిల్ ఆమోదం పొందకుండా వ్యూహాలు రచిస్తున్నారు. ఆ బిల్‌కు మద్దతు తెలిపిన అధికార రిపబ్లికన్ పార్టీ నేతలకు వ్యతిరేకంగా.. డెమోక్రటిక్ పార్టీకి ఫండింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. స్పెండింగ్ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్న కొంతమంది డెమోక్రటిక్ పార్టీ ప్రజాప్రతినిధులు మస్క్‌ను కలిశారు. బిల్లుకు ఓటు వేసిన రిపబ్లికన్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ఫండింగ్ చేయమని అడిగారు. దీనికి మస్క్ సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మస్క్ తీసుకుంటున్న నిర్ణయాలపై ట్రంప్‌కు ఎప్పటికప్పుడు సమాచారం వెళుతోంది. మస్క్ డెమోక్రటిక్ పార్టీకి ఫండింగ్ చేయబోతున్నాడన్న విషయం కూడా ట్రంప్‌కు తెలిసింది. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మస్క్ డెమోక్రటిక్ పార్టీ వారికి ఫండింగ్ చేస్తే గనుక.. తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. 'డెమోక్రటిక్ పార్టీ వారికి ఫండింగ్ చేస్తే.. మస్క్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. మస్క్ గౌరవం లేని మనిషి. ఆఫ్రికాలో పుట్టిన అతడితో బంధాన్ని చక్కబెట్టుకోవాలన్న కోరిక లేదు. మాట్లాడాలన్న ఉద్దేశ్యం కూడా లేదు' అంటూ మండిపడ్డారు.

# విద్యుత్ షాక్‌తో మరొకరు చనిపోకూడదు

- ప్రాణాలు పెట్టి పనిచేసే వారి భద్రత ముఖ్యం
- సురేష్ మరణం తనను కలచి వేసింది
- అందుకే ఎలక్ట్రీషియన్లకు రక్షణ కిట్లు పంపిణీ
- సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



మంగళగిరి(చైతన్యరథం): ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసే ఎలక్ట్రీషియన్లకు రక్షణ, భద్రత చాలా ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆదివారం ఉదయం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషి యన్లతో సమావేశమయ్యారు. పని ప్రదేశాల్లో వారి రక్షణ, భద్రత కోసం సొంత నిధులతో సేఫ్టీ కిట్లను అందజేశారు. ఈ సేఫ్టీ కిట్‌లో ఎలక్ట్రికల్ పనులకు అవసరమైన టూల్ కిట్, రబ్బర్ హాండ్ గ్లోవ్స్, షూస్, జాకెట్ ఉన్నాయి. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "గత ఏప్రిల్‌లో పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే దళిత యువకుడు పల్లపు సురేష్ ప్రమాదవశాత్తూ మరణించడం చాలా కలచివేసింది. అందుకే రక్షణ, భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సురేష్ మరణం వెనుకనున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టమయ్యాయి. ఒకటి ఆయన పేదరికం..విద్యుత్ పనులు చేసేటప్పుడు వాడే రక్షణ పరికరాలు ఆయన దగ్గర లేకపోవడంతో మరణించారు. రెండవది ప్రమాదవశాత్తు ఆయన చనిపోతే అతని కుటుంబానికి ఆదుకునేందుకు సరైన ఆర్థిక భద్రత లేకపోవడం. ఇటువంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకూడదనే నిశ్చయంతో పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు రక్షణ పరికరాల కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. రక్షణ పరికరాలను తప్పనిసరిగా వాడాలి..పని ప్రదేశంలో విద్యుత్ షాక్‌తో మరొకరు చనిపోకూడదని సూచించారు. రక్షణ ఏర్పాట్లు చేసినా ప్రాణం కోల్పోయే ప్రమాదం ఉంటే కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షలు, చంద్రన్న బీమా ద్వారా మరో రూ.2 లక్షలు అందించే ఏర్పాట్లు చేశాం. గత ప్రభుత్వం వ్యవస్థలను అస్తవ్యస్తంగా మార్చేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించింది. వ్యవస్థలను గాడిలో పెట్టడంతో పాటు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని తెలిపారు.

### పదేళ్ల నుంచి ఉన్న జీవోను సవరించారు: కృష్ణతేజ

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ "మూడునెలల క్రితం ఆటో ఢీకొని ముగ్గురు ఉపాధి శ్రామికులు మరణించారు. వారికి ప్రభుత్వ జీవో ప్రకారం చెరో రూ.50 వేలు పరిహారం అందించాం. ఈ విషయం తెలుసుకున్న పవన్‌కళ్యాణ్ పదేళ్లుగా కొనసాగుతున్న జీవోను సవరించి బాధిత కుటుంబాలకు రూ.2 లక్షలు పరిహారం అందేలా చేశారు. అలాగే రూ.2 లక్షలు సరిపోవని భావించి వారం రోజుల పాటు ఒక డ్రైవ్‌లా కోటి మంది ఉపాధి శ్రామికులకు ఇన్సూరెన్స్ చేయించారు. భవిష్యత్తులో ఉపాధి శ్రామికులు ఎవరైనా ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబానికి రూ.4 లక్షలు పరి హారం అందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహా న్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మికులకు ప్రైవేటు ఇన్సూరెన్స్ లేకపోయినా ఈ బోర్డు నుంచి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తోందన్నారు. అలాగే ఈ రంగంలో పనిచేసే యువతకు ప్రత్యేకంగా జాబ్‌మేళా ఏర్పాటు చేస్తామని తెలిపారు.





చైతన్య రథం
సినిమా
సోమవారం 9 జూన్ 2025 15



# ఎన్టీఆర్‌తో చాన్స్..
# రెమ్యునరేషన్ పెంచేసిన రుక్మిణి వసంత్!

'సప్తసాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. నిఖిల్‌తో చేసిన 'అపుడో ఇపుడో ఎపుడో' చిత్రం ఫ్లాప్ అయినా, ఎన్టీఆర్–నీల్ ప్రాజెక్ట్ (వర్కింగ్ టైటిల్: డ్రాగన్)లో ఆమెకు హీరోయిన్ ఛాన్స్ దక్కిందన్న వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ బజ్‌తోనే ఆమె పారితోషికం అమాంతం పెంచేసిందని సమాచారం. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.3 కోట్ల వరకూ ఛార్జ్ చేస్తోందట. దీంతో ఫిల్మ్ వర్గాల్లో ఈ విషయంలో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## బ్లో అప్

శ్రీలీల



# 16న 'ది రాజా సాబ్' టీజర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న అవైటెడ్ భారీ చిత్రాల్లో దర్శకుడు మారుతీతో చేస్తున్న భారీ చిత్రం "ది రాజా సాబ్" కూడా ఒకటి. మరి ఈ సినిమా కోసం కూడా ఫ్యాన్స్ చాలా కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తుండగా టీజర్ లాంచ్ కి మేకర్స్ మొత్తం సిద్ధం చేస్తున్నారు. మరి ఈ జూన్ 16న టీజర్ రాబోతుండగా ఈ సినిమా విషయంలో దర్శకుడు మారుతీ చేసిన కామెంట్స్ తాను ఏ రేంజ్ లో నమ్మకంగా ఉన్నారో అర్ధం అవుతుంది.

ఇది వరకు పెద్దగా ఈ సినిమా కోసం బయట మాట్లాడని మారుతి ఫైనల్ ఇప్పుడు మాట్లాడి అభిమానులకి ఒక నమ్మకం అందించారు. తన నుంచి ప్రభాస్ నుంచి ఏదైతే కోరుకుంటున్నారో అందుకు ఒక పర్సెంట్ ఎక్కువే సినిమాలో ఉంటుంది అని ప్రామిస్ చేస్తున్నారు. దీనితో ఇపుడు డార్లింగ్ ఫ్యాన్స్ లో ఈ ప్రాజెక్ట్ పై మరింత నమ్మకం కలిగింది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# నందమూరి ఫ్యాన్స్‌కు రెండు పవర్ ఫుల్ ట్రీట్స్

జూన్ 10 నందమూరి నటసింహ బాలకృష్ణ బర్త్ డే. అసలే ఈ బర్త్ డే బాలయ్య అందులోను నందమూరి అభిమానులకు చాలా ప్రత్యేకం. కారణం ఈ ఏడాది పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలయ్య కి అభిమానులు ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అటు పద్మభూషణ్ అవార్డు వేడుకలు.. ఇటు బాలయ్య బర్త్ డే మూవీ ట్రీట్స్ తో నందమూరి అభిమానులు ఫుల్ గా సర్ ప్రైజ్ అవుతున్నారు.

జూన్ 1న ఆయన బర్త్ డే, దానికన్నా ముందే నందమూరి అభిమానులకు అందాల్సిన స్పెషల్ ట్రీట్స్ అందేస్తున్నాయి. అందులో మొదటిది వీరసింహ సింహ రెడ్డి దర్శకుడు గోపీ చంద్‌తో బాలయ్య మరోమారు జట్టు కడుతున్నారు. దానికి సంబందించిన అంటే ఎన్‌బీకే 111 ఎనౌన్సమెంట్ ఈ రోజే జూన్ 8న వచ్చేసింది. బాలయ్య–గోపీచంద్ మలినేని ఫిలిం అనౌన్సమెంట్‌తోనే అభిమానుల్లో ఊపు వచ్చింది.

ఇక బర్త్ డే కి ఒక రోజు ముందే అంటే రేపు జూన్ 9 సాయత్రమే అభిమానుల కోసం మరో ట్రీట్ రెడీ అవుతుంది. అదే బాలయ్య – బోయపాటిల క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ అఖండ తాండవం టీజర్ రాబోతున్నట్టుగా మేకర్స్ అనౌన్స్ చేసేసారు. మరి నందమూరి అభిమానులకు బాలయ్య బర్త్ డే కన్నా ముందే రెండు క్రేజీ పవర్‌ఫుల్ ట్రీట్స్ అందుతున్నాయన్నమాట.

# 'ఎన్టీఆర్ - హృతిక్ రోషన్' 'వార్ 2' పై లేటెస్ట్ అప్ డేట్ !



'ఎన్టీఆర్ – హృతిక్ రోషన్' కలయికలో రాబోతున్న మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ 'వార్ 2'. ఈ సినిమా ఆగస్టు 14, 2025న థియేటర్స్ లోకి రాబోతుంది. ఐతే, తాజాగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ గురించి ఓ క్రేజీ రూమర్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం భారీ ఎత్తున స్పెషల్ వీఎఫ్ఎక్స్ కి పెద్ద పీట వేసి గ్రాండ్ లెవెల్లో తెరకెక్కిస్తున్నారట. మొత్తానికి ఈ సినిమాలోని యాక్షన్ విజువల్స్ అత్యుత్తమంగా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. అన్నట్టు ఈ సినిమాలో రెండు పాటలు మాత్రమే ఉన్నాయట.

పైగా అందులో ఒక సాంగ్ ను హృతిక్ రోషన్ – కియరాపై తీశారు. కియరా బికినీలో కనిపిస్తోందట. ఇక రెండో పాటను హృతిక్–ఎన్టీఆర్ పై షూట్ చేయనున్నారు. వచ్చే నెల హృతిక్–తారక్ పై ఈ సాంగ్ ను 7 రోజుల పాటు షూట్ చేస్తారట, ఈ సాంగ్ లో తారక్ స్టెప్స్ అదిరిపోతాయని తెలుస్తోంది. కాగా, మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్స్ లో 'వార్ 2' ఫస్ట్ ప్లేస్ లో ఉంటుంది. పైగా ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్ లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి.

ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర పై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది.



# అఖిల్-జైనాబ్ రిసెప్షన్ లో సూపర్ స్టార్ మహేష్

సూపర్ స్టార్ మహేష్ బాబు రాజమౌళి తో సినిమా స్టార్ట్ చేసాక ఎప్పుడు బయట కనిపించినా ఆయన అభిమానులకు పండగే, SSMB29 అప్ డేట్ కోసం తెగ వెయిట్ చేస్తున్న మహేష్ అభిమానులకు ఆయన బయట కనిపించినా చాలు అనేలా ఉంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ అఖిల్ జైనాబ్‌ల వెడ్డింగ్ రిసెప్షన్ లో కనిపించారు.

6న అఖిల్–జైనాబ్‌ల వివాహాన్ని అక్కినేని నాగార్జున తన ఇంట్లోనే కొద్దిమంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల నడుమ జరిపించినప్పటికీ.. ఆదివారం అఖిల్–జైనాబ్‌ల వెడ్డింగ్ రిసెప్షన్ మాత్రం చాలా గ్రాండ్‌గా జరిపిస్తున్నారు. ఈ రిసెప్షన్‌లో సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంతులు పాల్గొనబోతున్నారు.

తాజాగా సూపర్ స్టార్ మహేష్ ఆయన భార్య నమ్రత, మహేష్ కుమార్తె సితారలు అఖిల్–జైనాబ్‌ల వెడ్డింగ్ రిసెప్షన్‌లో సందడి చేసిన ఫొటోస్ అక్కినేని నాగార్జున పీఆర్ టీమ్ రివీల్ చేసింది. నాగార్జున తన చిన్న కొడుకు అఖిల్ పెళ్లి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు, ఏ ఒక్క పెళ్ళి ఫోటో కూడా బయటికి రాకుండా.. పెళ్లి, రిసెప్షన్ విషయాలేవీ లీకవ్వకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. అఖిల్ పెళ్లి, రిసెప్షన్ ఫోటోలు కూడా ఆచి తూచి వదులుతున్నారు.

# 'లెనిన్'లో ఐటమ్ సాంగ్ కోసం కసరత్తులు !



అక్కినేని యంగ్ హీరో అఖిల్ తన పెళ్లి కోసం ప్రస్తుతం సినిమాలకు వన్ మంత్ బ్రేక్ ఇచ్చాడు. ప్రస్తుతం అఖిల్ తన లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. అయితే, ఈ సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. పైగా ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో ఓ ఐటమ్ సాంగ్ ను మేకర్స్ ప్లాన్ చేశారట. ఈ వన్ మంత్ గ్యాప్‌లో ఈ సాంగ్ ను షూట్ చెయ్యాలని, తర్వాత అఖిల్ షాట్స్‌ను సాంగ్‌లో యాడ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్నట్టు ఈ పాటను సింగర్ మంగ్లీ చేత పాడించనున్నారని టాక్.

కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్ కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని నవంబర్ 14న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా అఖిల్ – శ్రీలీల కలయికలో లవ్ సీన్స్ చాలా బాగుంటాయట. అన్నట్టు ఈ సినిమాపై అఖిల్ చాలా హోప్స్ పెట్టుకున్నాడు.